ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 09, జూన్ 2024 16 పేజీలు




# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 5454 కేసుల పరిష్కారం

- జిల్లా జడ్జి పాటిల్ వసంత్

16వ పేజీలో...



# గూడు కోసం జర్నలిస్టుల ఎదురు చూపులు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ



## జీఓ ఇచ్చి జర్నలిస్టులను మోసగించిన కేసీఆర్, అజయ్, గౌతమ్

## నలుగురు ముఖ్యమంత్రుల సాక్షిగా ఇచ్చిన హామీ నెరవేర్చని వైనం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

జర్నలిస్టులు.. మీరు జనం యోధులు... జర్నలిస్టులు... మీరు ప్రభుత్వానికి ... ప్రజలకు వారధులు... రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టులకు గూడు లేకపోవడం బాధాకరం. తెలంగాణ ఉద్యమంలో మీ పాత్ర కీలకం.ఎనలేనిది. అలాంటి మీకు జాగాతో పాటు సమీకృత ఇండ్ల సముదాయాలను నిర్మిస్తాం. వెంటనే ఇండ్ల స్థలాల జీఓ ఇవ్వమని సీసీఎల్ఏ చీఫ్ సెక్రెటరీని అదేశిస్తున్నాను. ఈ హామీని నెరవేర్చే బాధ్యత ఆనాడు జిల్లా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ లకు అప్పగిస్తున్నాను. పక్షం రోజుల్లో అమలు చేయాలని ఆదేశించారు.దింతో ఉమ్మడి జిల్లాలో ఉన్న 18 వందల మంది జర్నలిస్టుల కుటుంబాలు సంతోషంలో మునిగితేలాయి.

అటుతర్వాత మే26,2023న జీఓ నెంబర్ 147 ప్రకారం 23 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయిస్తూ క్యాబినేట్ ఆమోదంతో జీఓ జారీచేశారు. దశల వారీగా ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించడంతో...ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు కేసీఆర్ కు,ఆనాటి మంత్రి అజయ్ కుమార్ కు పాలాభిషేకాలు, పుష్పభిషేకాలు

2వ పేజీలో...

# ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్



## ఆరుగురు మావోయిస్టులు మృతి



- -నారాయణ్ పూర్ జిల్లాలో ఘటన
- -పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రి స్వాధీనం
- -వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌ఘడ్‌లో వరస ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. నారాయణపూర్ దంతెవాడ సరిహద్దులోని ముంగోడి గోబెల్ గుబుమ్ అదర్ వేద వహికల్ ఛోటెటొడెబెడ అటవి ప్రాంతాల గ్రామ సమీపంలో తూర్పు బస్తర్ డివిజన్‌లోని అమ్ డై ఏరియా కమిటీ సమావేశం అయ్యారని పోలీసులు సమాచారం అందటంతో ఆ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి బస్తర్ రేంజి

2వ పేజీలో...

# సర్వం సిద్ధం

- నేడు గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష
- జిల్లా వ్యాప్తంగా 21 కేంద్రాల్లో 8871 మంది
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- తొలిసారిగా బయోమెట్రిక్ విధానం
- ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు పరీక్ష



16వ పేజీలో...

# లోక్ అదాలత్‌తో మానసిక ప్రశాంతత

-జిల్లా జడ్జి జీ.రాజగోపాల్

16వ పేజీలో...



# గూడు కోసం జర్నలిస్టుల ఎదురుచూపులు

**(మొదటి పేజీ తరువాయి..)**

చేశారు.అదే సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీఓ జారీచేసింది. జీఓ లు అయితే ఇచ్చారు.కానీ అమలు చేసే బాధ్యతను విస్మరించారు.ఇండ్ల స్థలాల కోసం మంత్రి అజయ్ కుమార్, ఖమ్మం కలెక్టర్ వి.పి.గౌతమ్ చుట్టూ,భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ కార్యాలయం చుట్టూ జర్నలిస్టులు చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు.

కేసీఆర్ వాగ్దాన సమయంలో సభ వేదికపై నాలుగు రాష్ట్రాల కు చెందిన నలుగురు ముఖ్యమంత్రులు ఉన్నారు. వారిలో కేరళ ముఖ్యమంత్రి విజయన్,పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్ సింగ్ మాన్,ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో పాటు...సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి రాజా,సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు,తమ్మినేని వీరభద్రం సైతం ఉన్నారు.

**జర్నలిస్టులను మోసగించిన కేసీఆర్,అజయ్,గౌతమ్....**

ప్రభుత్వ జీఓ వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి అజయ్, వి.పి.గౌతమ్ జీఓ వచ్చాక కాలయాపన చేశారు. జర్నలిస్టులకు అపాయింట్మెంట్ సైతం ఇచ్చే వాళ్ళు కాదు.కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. వెంకటాయపాలెం పరిధిలో 20 ఎకరాల 7 గుంటలు... వెలుగు మట్ల పరిధిలో 2 ఎకరాల 35 గుంటల భూమిని అలాట్ చేసినట్లు అజయ్,కలెక్టర్ వి.పి.గౌతమ్ లు చెప్పారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం లో 17 ఎకరాల భూమిని అలాట్ చేసినట్లు అక్కడి కలెక్టర్ అనుదీప్ ప్రకటించారు. తర్వాత మాజీ మంత్రి అజయ్,కలెక్టర్ లు గౌతమ్,అనుదీప్ లు కోల్డ్ స్టోరేజ్ లో పడవేశారు.

జర్నలిస్టులు అనేక పర్యాయాలు మంత్రి అజయ్,కలెక్టర్ లు గౌతమ్,అనుదీప్ లను కలిసిన ఫలితం లేకపోయింది.

జర్నలిస్టు హౌజింగ్ సొసైటీని ఏర్పాటు చేస్తే భూమిని అలాట్ చేస్తామని మరో మోసానికి తెరలేపారు.

హౌజింగ్ సొసైటీ ఏర్పాటయ్యి ఏడాది పూర్తయినప్పటికి ఏమాత్రం ముందుకు సాగ లేదు.జీఓ ప్రకారం కేటాయించిన ప్రాంతం లో భూమి సరిపడా ఉన్నదా...లేదా అనే అమశంపై క్లారిటీ లేకుండా నేటికి సర్వే జరపలేదు.దింతో జర్నలిస్టులను మోసాగించినట్లయ్యింది. జీఓ 59 రాగానే ప్రభుత్వ స్థలాలను బిఆర్ఎస్ నేతలు కొందరు రెగ్యులర్ చేయించుకున్నారు.మాజీ మంత్రి అజయ్ కుమార్ ఖమ్మంలోని ఎన్ఎస్పీ కి చెందిన కోట్లాది విలువైన 14 వేల గజాల ప్రభుత్వ భూమిని ఆఘమేఘాల మీద రెగ్యులర్ చేయించుకున్నారు. అలాగే ఆయన అనుచరులు సైతం 59 జీఓ కింద ప్రభుత్వ భూమిని కాజేశారు.జర్నలిస్టులకు సైతం జీఓ ఇచ్చి కూడా అమలు చేయలేక పోయారు.

**ఈ పాలకులయినా మొర ఆలకిస్తారా...!**

గత పాలకులు జీవోలతోటే సరిపెట్టి, జర్నలిస్టులను మోసాగించారు. జిల్లాకు చెందిన ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ తో పాటు పౌరసంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పొంగులేటిని జర్నలిస్టుల సంఘాల నేతలు కలిసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జర్నలిస్టుల ఇండ్ల స్థలాల వ్యవహారాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ ఏమేరకు అమలవుతాదో వేచి చూడాలి.

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఐజి సుందర్ రాజన్ వివరాలు వెల్లడించారు. మావోలకు భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల నంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు రెండు 303 రైఫిల్స్ ఒక మ్యాగజైన్ 315 బోర్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్ సెల్ ఫోన్లు ఎస్ఎల్ఆర్ రైఫిల్ 100 మీటర్ల వైర్ 1 1/2 కేజీ గల రైస్ కుక్కర్ మందుపాతర పిఐడి బ్యాగ్ మల్టీ మీటర్ ప్లాస్టిక్ పేలుడు పదార్థాలు ఇతర నిత్యవసర వస్తువులు లభించాయని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో నారాయణ పూర్ దంతెవాడ కొండగావ్, ఉమ్మడి ఐటిబిటి కంపెనీ సీఆర్పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నారని డిఐజి తెలిపారు. మృతిచెందిన వారిలో మాసియా మాండవి సుక్మా జిల్లా పిఎల్‌జిఏ 6 కంపెనీ సభ్యుడు, స్నీపర్ టీమ్ కమాండర్ ప్లాటూన్ నెంబర్ 2 ఏ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, ఇతనిపై ఎనిమిది లక్షల రివార్డు ఉందన్నారు. కోరం రమేష్ డిప్యూటీ కమాండర్ ఇతని పై ఎనిమిది లక్షల రివార్డు ఉందని, సన్నీ అలియాస్ సుందరి(8 లక్షల రివార్డు), పోయం సజంతి(8 లక్షల రివార్డు) జయలాల్‌పై ఐదు లక్షల రివార్డు, జనినిపై లక్ష రివార్డు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

ఈ విలేఖర్ల సమావేశంలో దంతెవాడ డిఐజి కమ్లోచన్ కశ్యప్, పోలీస్ సూపరిండెంట్ షల్లభ్ సిన్హా, నారాయణ పూర్ సూపరిండెంట్ ప్రభాత్, దంతెవాడ ఎస్పీ, గౌరవ్ రాయ్, సీనియర్ ఐటిబిటి , సిఆర్పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 11298 కేసులు పరిష్కారం

**-1.47 కోట్ల పరిహారం**

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజ గోపాల్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 11298 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ లోక్ అదాలత్‌లో నిమ్మిత్తం 7 లోక్ అదాలత్ బెంచ్‌లను న్యాయసేవా సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.వి.చంద్రశేఖర్ రావు ఏర్పాటు చేశారు. మొదట అదనపు జిల్లా జడ్జి కే.ఉమాదేవి 67 రోడ్డు ప్రమాద నష్ట పరిహార కేసులను పరిష్కరించారు. 244 విద్యుత్ శౌర్యం కేసులను పరిష్కరించారు. బాధితులకు 1.47 కోట్ల పరిహారం అందించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కే.దీప 76 కేసులను పరిష్కరించారు. మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రజని 235 క్రిమినల్ కేసులతో పాటు 71 సైబర్ క్రైం కేసులను పరిష్కరించారు. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వై.బిందుప్రియ 1948 కేసులను పరిష్కరించారు. మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి 216 క్రిమినల్ కేసులను పరిష్కరించారు. మొబైల్ కోర్టుకి సంబంధించిన 418 కేసులను ఎక్సైజ్ కోర్టు 66 కేసులను న్యాయ మూర్తి బి.రజని పరిష్కరించారు. ఇతర ప్రిలిటిగేషన్ కేసుల 4738 కేసులను పరిష్కరించారు. రెండవ శ్రేణి మేజిస్ట్రేట్ సలీం 1621 పెట్టి కేసులను పరిష్కరించారు. ఇండియన్ బ్యాంకు ఆధ్వరనయంలో కక్షి దారులకు పులిహోర, మంచినీరు అందించగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు మజ్జిగ అందజేశారు. జిల్లాలో సత్తుపల్లిలో 585 కేసులు, మధిరలో 934 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయవాదులు తెల్లాకుల రమేష్ బాబు, ముప్వా నాగేశ్వర్ రావు, పి.రంగారావు, మల్బూరు, టి.వెంకటనారాయణ, వి.వాసవి కుమారి, లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు.

# శ్రీ అంబాసత్రంలో గణపతి అధర్వ శీర్ష సహస్రాభిషేకం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

భద్రాచల దివ్య క్షేత్రంలో లోక కళ్యాణాన్ని కోరుతూ శ్రీ శృంగేరి మహాసంస్థానం శ్రీ అంబాసత్రంలో మంథనికి చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి మహావాది వినోద్ ఆధ్వర్యంలో సర్వేజనా సుఖినోభవంతు లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ శనివారం భద్రాచలం శ్రీ అంబాసత్రంలో గణపతి అధర్వ శీర్ష సహస్రాభిషేకం రుత్విక్కుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రజా క్షేమాన్ని కోరుతూ ఈ క్రతువులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అనేక



ప్రాంతాలనుండి ఉపనయనం చేసుకున్న వటువులు ఈ క్రతువులో పాల్గొన్నారు. శృంగేరి మహాసంస్థానంలో జరిగిన ఈ కార్యక్రమంలో యామిజాల శశికాంత్ శర్మ, అధర్వణ వేద పండితులు మురళీ గోపాలకృష్ణమాచార్యులు, మల్లాది రామనాథ శర్మ, పమిడి గంటం సుబ్రహ్మణ్యం, కృష్ణార్జునరావు, పీవీ నరసింహారావు, రాంప్రసాద్, మురళీధర్, రవి, పవన్, కౌశిక్, నరసింహం, సుధాకర్, ఐకే రావు, మోహన్ శర్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గణపతి సహస్రాభిషేకంలో హైదరాబాదు నుండి వచ్చిన ప్రముఖులు, ఇతర పెద్దల సహకారంతో ఈ మహత్కార్యం ఘనంగా ముగిసింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీ అంబాసత్రం వారికి పాల్గొన్న వారందరికీ వివాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రామోజీరావుకి ఘన నివాళులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

పత్రికా ప్రపంచంలో ఎప్పటికీ అస్తమించని సూర్యుడు రామోజీరావు అని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబులు అన్నారు. శనివారం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ.. రైతు కుటుంబంలో జన్మించి జర్నలిజంకి నూతన ఒరవడిని సృష్టించి వాస్తవాలను ప్రజలకు తెలిసే విధంగా అక్షరాలను చెక్కిన రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటు అని అన్నారు. ఒక పత్రిక రంగానికే కాక ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో కూడా తెలుగు గిఒంతుని ప్రపంచవ్యాప్తంగా చాటరని గుర్తు చేశారు. అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించిన రామోజీరావు రాజకీయాలలో కూడా కింగ్ మేకర్‌గా నిలిచరాని స్పష్టం చేశారు. నందమూరి తారక రామారావు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వానికి అనేక రకాల సూచనలు, సలహాలు రామోజీరావు అందించారని, ఆ ఫలితంగానే హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందిందని వారు అభిప్రాయపడ్డారు. అనేక రంగాలలో రాణించిన రామోజీరావు అంత్యక్రియలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో చేయటం అభినందించదగ్గ విషయమని రామోజీరావు లేని లోటుని ఎవరు తీర్చలేకపోయినా ఆయన ఆలోచనలు ఆశయాలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం రామోజీరావు చిత్రపటానికి లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల సిబ్బంది పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్‌తో పాటు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం పట్ల హర్షం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పట్టభద్రుల ఎంఎల్‌సీ చింతపండు నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న)లు విజయం సాధించడం పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఎంపీ పోరిక బలరాం నాయక్‌కి ఓటు వేసిన ఓటర్లకు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించిన గ్రాడ్యుయేట్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఎన్నికల సమయంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అదేవిదంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు టీపీసీసీ సభ్యులకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు, బూత్ కమిటీ సభ్యులకు, ఇన్చార్జిలకు అభినందనలు తెలియజేశారు.

# వృద్ధాశ్రమంలో రామోజీరావుకు నివాళులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**



భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమంలోని అనాధలు, వృద్ధులు శనివారం రామోజీరావుకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సరోజిని మాట్లాడుతూ.. వృద్ధాశ్రమం రేకుల షెడ్డులో ఉండి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న రామోజీ గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీరావు రూ.80లక్షలతో భవన నిర్మాణం చేసి, ప్రహరీ నిర్మించి, టాయిలెట్స్ కట్టి, పెద్ద టీవీలు, 20కి పైగా బీరువాలు, ఇతర సామాగ్రిని సమకూర్చాన్నారు. రామోజీరావు మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నామన్నారు.

# వణుకుతున్న లోతట్టు ప్రాంత వాసులు !

**-నైరుతి వచ్చేస్తోందన్న భయం**

**-కుంటలుగా మారనున్న కాలనీలు**

**-దారి తెన్ను లేని పరిస్థితులు**

పరకాల-ప్రభాతవార్త

పరకాల ప్రాంతంలోని లోతట్టు ప్రాంత వాసులు నైరుతి రుతుపవనాలు వస్తున్నాయని వణికిపోతున్నార.పరకాల పురపాలక సంఘం పరిధిలోని శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీ వారు ప్రతి వర్షాకాలంలో వరద ముంపుతో దర్భర పరిస్థితులను అనుభవిస్తున్న వారే.ఇరవై సంవత్సరాలు పురపాలక సంఘం ఎలాంటి నివారణ చర్యలు చేపట్టక పోవడం గమనార్హం. ఆ ఇరవై ఏండ్ల కాలంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు కూడా దృష్టి సారించకపోవడం పట్ల ఈ ప్రాంత వాసులు పరకాల సెగ్మెంట్ తగిన రీతిలో సమాధానం చర్చనీయాంశం.రెండు దశాబ్దాలుగా పదవుల్లో కొనసాగిన వార్డు మెంబర్లు, కౌన్సిటర్‌లు కూడా ఆ లోతట్టు ప్రాంతాల అభివృద్ధి పాటు పడకపోవడం పరిపాలన దక్షతకు నిదర్శనం.ప్రతి ఏటా వానకాలంలో దామెర చెరువు మత్తడి



నాలా పరకాల-హుజురాబాద్ రోడ్డుపై ప్రవహించి రాకపోకలను స్థంభింపజేస్తుంది.దీనికితోడు డివైడర్లు,రోడ్డు కోట్టుకుపోతుంది.అది మరమ్మత్తు చేసే ఆ ప్రాంతంలో వన్‌వే కొనసాగుతుంది.అలాగే శ్రీనివాస కాలనీలోని ఇండ్లన్నీ నీట మునిగిపోతాయి.మమతా నగర్‌లో దామెర చెరువు నాలాల కబ్జాలతో నీటి కుంటలలో ఇండ్లు తేలి ఆడుతుంటాయి.అంతేకాకుండా మాదారం కాలనీలోని ఇండ్లు వరద ముంపుకు గురి అవుతుంటాయి.గత వర్షాకాలంలో సందర్శించి పరిశీలించిన కమిషనర్, కౌన్సిలర్‌లు, ఎమ్మెల్యే సైతం తమ పదవి కాలంలో చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.పరకాల - హుజురాబాద్ రూడు ఆర్టీసీ డిపో సమీపంలో మమతా నగర్ వైపు డ్రైనేజీ అసంపూర్తి నిర్మాణం మమతా నగర్ వాసులకు శాపంగా మారింది.అది 10వ వార్డు కౌన్సిలర్ పరిధిలోనికి వస్తుంది.9వ వార్డు కౌన్సిలర్ వార్డు పరిధిలోని డ్రైనేజీ పూడ్చి వేసి కబ్జా చేసినా పురపాలక సంఘం దృత రాష్ట్ర పాలనకు సాక్షాత్కరిస్తోంది.నాలాలను బాజాప్తాగా కబ్జా చేసి రెండు,మూడు అంతస్తులు నిర్మించుకున్నా కనిపించని అంధ పురపాలకమని లోతట్టు ప్రాంత వాసులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నేరాలు-దారుణాలు

### మోటార్ సైకిల్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

మోటార్ సైకిల్ ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం సాతానిగూడెం స్టేజీ సమీపంలో శనివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.....ముచ్చర్లకు చెందిన బి.సైదులు ను మరో మోటార్ సైకిల్ వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో అతను గాయపడ్డాడు.గాయపడిన అతనికి 108 సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

### దుమ్ముగూడెం గ్రామంలో చోరీ


**-ఒక ఇంట్లో దొంగలు చొరబడి**

**బంగారు ఆభరణాలు, నగదు దోపిడి**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలోని ఒక ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును దోచుకుని వెళ్ళారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డి భానుకిరన్, అనే వ్యక్తికి చెందిన ఇంటిలో గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో ఇంటికి వేసిన తాళాలను పగలకొట్టి ఇంట్లో చొరబడి ఇంట్లో ఉన్న బీరువాలను తెరిచి అందులో ఉన్న సుమారు రూ.5లక్షల బంగారు ఆభరణాలు, రూ.52వేల నగదును దోచుకెళ్ళారు. బాధితుడు భానుకిరణ్, శుక్రవారం రాత్రి కుటుంబంతో హైద్రాబాద్ వెళ్ళాడు. ఇంట్లో ఎవరు లేని సమయాన్ని



కనిపెట్టి దొంగలు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. దొంగతనం జరిగిన సమాచారాన్ని స్థానికులు, కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసులకు అందించడంతో పోలీసులు దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కొత్తగూడెం నుంచి స్లూజ్ టీంను పిలిపించారు. బాధితుడు బైరెడ్డి బానుకిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈసమావేశానికి అధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ఎంఎస్పీ అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ జూలై 7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయడం కోసం మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల వార్షికోత్సవాన్ని యావత్తు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ మాదిగ ఉపకులాలు విద్యార్థులు, నిరుద్యోగులు మహిళలు అధికసంఖ్యలో వరంగల్‌కు తరలిరావాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జాతీ భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వామ్యం చేస్తూ పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

## మురికిని వదిలించేది మేము...!

**-చెరువులను మురికి చేస్తే ఊరుకోం !**

**-రజక సంఘం రాష్ట్ర నాయకుడు నేరేళ్ల విజయ్ కుమార్**

పరకాల, జూన్ 8, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో నివసించే వారి బట్టల మురికిని వదిలించేది తామని,అలాంటి చెరువులను మురికి చేస్తే ఊరుకోమని రజక సంఘం రాష్ట్ర నాయకుడు నేరేళ్ల విజయ్ కుమార్ హెచ్చరించారు.ప్రభుత్వ జీవో నెంబర్ 343,669,3296,4233 ఉత్తర్వుల క్రమంలో శనివారం ఆయన స్థానిక రజక సంఘం నాయకులతో కలిసి దామెర చెరువును సందర్శించారు.దామెర చెరువులో గతంలో ప్రభుత్వం సుమారు 6.18 ఎకరాల్లో దోభీ ఘాట్ నిర్మించిందని తెలిపారు.అయితే అది ప్రస్తుతం కబ్జాకు గురైందన్నారు.రజక వృత్తినే నమ్ముకొని ఉపాధి పొందుతున్న చాకలి కులస్తుల జీవనాధారమైన చెరువులు నేడు కబ్జాకు,కలుషితమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుల వృత్తినే నమ్ముకున్న తమకు చెరువులే ఆధారమని తెలిపారు.పలు గ్రామాల్లో చెరువుల్లో గోగు నారా చెట్లను నానబెట్టి నారా తీయడానికి వాడుకుంటూ చెరువు నీటిని కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. కాగా ప్రభుత్వం గ్రామాల్లో రజకులందరికీ చెరువుల వద్ద ధోబి ఘాట్‌లు నిర్మించి ఇవ్వాలని కోరారు.అలాగే చెరువు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.పరకాల దామెర చెరువులోని ధోభీ ఘాట్‌ను పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ కొరకు రైతులకు అవగాహన

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని కేషాపూర్ పెంచికల్ పేట్ గ్రామములో రైతులతో పత్తి పంట సాగు విషయంపై గులాబీ రంగు పురుగు నియంత్రణపై రైతులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి వంగ, రఘు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో రైతులకు కార్గిల్ సంస్థ, సేఫర్డ్ సంస్థ సహకారంతో లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వంగ, రఘు మాట్లాడుతూ.. పత్తి పండించే రైతులందరూ మంచి పత్తిని పండించాలంటే పురుగుల నియంత్రణ చాలా అవసరమని, అందులో ముఖ్యంగా గులాబీ రంగు పరుగు అనేది ఎక్కువగా నష్టం చేస్తున్నదని, దీనివల్ల పత్తి దిగుబడి తగ్గడం, పత్తి నాణ్యత తగ్గడంతో మార్కెట్‌లో మంచి రేటు రాకపోవడం వలన రైతులకు చాలా నష్టం జరుగుతుందన్నారు. సరైన పద్ధతి ద్వారా పంటలపై గులాబీ రంగు పురుగు నియంత్రణ కొరకు లింగాకర్షణ మొదలైన పత్తి పండించే రైతులందరూ ఎండాకాలం దుక్కులు చేసుకోవాలన్నారు. భూమిలో దాగి ఉన్న ప్యూపదశ పురుగులను నియంత్రించవచ్చున్నారు. విధిగా లింగడాకర్షణ బుట్టలు పెట్టుకోవడం వల్ల పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని వారన్నారు. వ్యవసాయ శాఖ ఏఈఓ తిరుపతి, కేశవపూర్ రైతు ఉత్పతిదారుల ప్రతినిధులు మౌనిక, తదితరులున్నారు.

## నాడు సరస్వతి నిలయం.. నేడు అభాగ్యులకు నివాస నిలయం

**-కార్పొరేట్ విద్య ముసుగులో కనుమరుగైన సరస్వతి శిశు మందిర్**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో నాడు విద్యావంతులను తయారు చేసిన విద్యాలయం.. నేడు అనాధ అభాగ్యులకు నివాస నిలయంగా ఆసరా అయిన వైనం ఇది. 1970లో స్థాపించబడిన సరస్వతి శిశు మందిర్ ఐదుగురు విద్యార్థులు మొదలైన ఈ విద్యాలయం అంచలంచలుగా ఎదిగి ఈ విద్యాలయంలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మాతృభాషలో విద్యను అభ్యసించిన అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐటీ రంగ సంస్థల్లో ప్రథమ స్థానంలో ఉండి వివిధ పదవుల్లో ఉన్నతంగా రాణిస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం మాయలో ఉత్తమ విద్యను అభ్యసిస్తారని ఇంగ్లీషు భాషను అలవోగా తమ పిల్లలు నేర్చుకుంటారని ఊహించిన తల్లిదండ్రులు ఈ ప్రాంతంలో ఒక వెలుగు వెలిగిన సరస్వతి శిశు మందిర్ కనుమరుగయింది. విద్యార్థులకు క్రమశిక్షణ, మాతృ భాష మీద పట్టు, భారతీయ సంస్కృతి, యోగాసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు అనేక ప్రయత్నాలు ఇక్కడ ఆచార్యులు చేసేవారు.



ఏ విధమైన ఆర్థిక లాభేక్ష లేకుండానే పేద విద్యార్థులకు సైతం అత్యుత్తమైన విద్యను అందించే విద్యాసంస్థగా వేల పది వరకు ఒక వెలుగు వెలిగింది. ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలును మరువకపోవడం గమనార్హం. శిథిలావస్థలో ఉన్న ఈ విద్యాలయం అనాధ అభాగ్యులకు నివాస నిలయంగా మారిపోయింది. ఈ విద్యాలయంలో నివాసమున్న అభాగ్యులకు ప్రభుత్వం చొరవ తీసుకొని పక్క ఇల్లు కట్టించాలని ఈ సరస్వతి విద్యాలయ పున: ప్రారంభించాలని ఈ ప్రాంత పూర్వ విద్యార్థుల పూర్వాచార్యులు పూర్వ పోషకులు కోరుకుంటున్నారు.

**-బళ్ల రమేష్(16 సంవత్సరాలు గణిత శాస్త్రం బోధించారు):**

ఈ తరం విద్యార్థులకు ఆధునీకరణ చెందిన శిశు మందిరాలు ఏర్పాటు చేసి ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ అందించాలి.




## త్రిఫేజ్ విద్యుత్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

**-ధర్మవరం, రేగుంట గ్రామాల రైతులతో గ్రామాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ ఏడీఈ, సిబ్బంది**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని నెలకొని ఉన్న త్రిఫేజ్ విద్యుత్ సమస్యలు త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని విద్యుత్ శాఖ ఏడీఈ టీ.వేణు రైతులకు హామీ ఇచ్చారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ బృందం మండలంలోని నెలకొని ఉన్న త్రిఫేజ్ విద్యుత్ సమస్యపై శుక్రవారం విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో విద్యుత్ శాఖ అధికారుల బృందం దుమ్ముగూడెం మండలంలోని ధర్మవరం, రేగుంట గ్రామాల్లో శనివారం పర్యటించి రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న త్రిఫేజ్ విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన సమస్యలు పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, కాక వెంకటేశ్వర్లు, ధర్మవరం, రేగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఆదివారం భద్రాచలం పట్టణానికి చెందిన సూర్య ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించనుంది. సూర్య హస్పిటల్ డాక్టర్‌లు పవన్‌రెడ్డి, డా.గీతాపావని ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల ప్రజలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు, మూత్ర సంబంధిత వ్యాధులు, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, ఆస్తమా, కీళ్ల నొప్పులు, గ్యాస్ ట్రబుల్, కీళ్ళ సమస్య, లివర్ సమస్య తదితర వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఎస్బీఐ పక్కనే ఉన్న కిట్స్ పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఈ వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రామయ్య సేవలో ఆంధ్ర హై కోర్టు జడ్జీ టీ.మల్లికార్జున్‌రావు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి టీ.మల్లికార్జున్‌రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, దేవస్థాన సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా భద్రాచల దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



## ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ కుటుంబంలో ఉన్న పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగితేనే ఆర్థికంగా బలపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అన్నారు. శనివారం మొరంపల్లి బంజర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామ పురవీధుల్లో గ్రామ పెద్దలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకోవాలని, అందుకు తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను పాఠశాలకి పంపించే విధంగా చొరవ చూపాలని అన్నారు. మారుమూల పల్లె గ్రామాలలో విద్య కుసుమాలు ఉన్నత స్థాయికి వెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పుడు తన కుటుంబంతో పాటు తమ గ్రామాన్ని కూడా అభివృద్ధి చేసుకోవడానికి విద్య తోడ్పాటు అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా తమ తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించగలరని కోరారు. నూటికి నూరు శాతం గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి మంచి ప్రయోజకుల తీర్చిదిద్దే సామర్థ్యం తమ ఉపాధ్యాయుల్లో ఉందన్నారు. పాఠశాలలకు మీరు పంపించండి మీ పిల్లల భవిష్యత్ మాది అని తమ చేతుల మీదుగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా గ్రామంలో పెద్దలు కూడా ఆసక్తి చూపి పిల్లలు బడికి పంపించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపి బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. గ్రామంలో ఉన్న పాఠశాల పచ్చని వాతావరణంలో ఆహ్లాదకరమైన చెట్ల మధ్య ఆదర్శవంతమైన పాఠశాల భవనంలో ఆరోగ్యంతో విద్యార్థులు చదువులు కొనసాగిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, ఉమా, సుజాత, రమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరోమణి, ఉపాధ్యాయులు శంకర్, పద్మ, కృష్ణ, అంగన్వాడీ టీచర్లు కృపారాణి, పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేతులు నాగమణి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు గొడుగులు పంపిణీ

*సారపాక, ప్రభాతవార్త :*



ఐటీసీ అనుబంధ సేవా సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక ఆధ్వర్యంలో శనివారం పండ్లు,కూరగాయలు అమ్ముకునే 10 మంది నిరుపేద మహిళలకు పెద్ద గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అందరూ మంచిగా జీవనోపాధిని పొందాలని, జాగ్రత్తగా వీటిని ఉపయోగించుకుని సూచించారు. ప్రయోజనం పొందే మహిళందరూ వీరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, రోటరీ ప్రెసిడెంట్ జయంత్‌కుమార్‌దాస్, రొటరీయన్‌లు చెంగల్‌రావు, నాగమల్లేశ్వరరావు, డీ.వీ.ఎం.నాయుడు, ఎం.రాంబాబు, యేసోబు, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రతాప్, ఎంఎస్కె ఎన్‌జీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

*చర్ల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పాతచర్లలో శ్రీ సీతారామ భక్తాంజనేయ స్వామివారి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ పున: నిర్మాణ కార్యక్రమం చేపట్టి నేటికి రెండు సంవత్సరాలు గడిచింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల నేతృత్వంలో తెల్లవారి ఝామునుండి విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానాన్ని స్వీకరించారు. అనంతరం సీతారామ లక్ష్మణ సమేత భక్తాంజనేయ ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు ఆల్‌పెన్షనర్స్ కార్యాలయం వద్ద ఉచిత నేత్రవైద్య పరీక్షలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*




సోమవారం భద్రాచలంలోని పాత ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయము నందు వరంగల్ శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి క్యాట రాక్టు కలిగిన వారిని అదే రోజు వారి వాహనమంలో తీసుకువస్తారని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వి ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తిలు తెలిపారు.

## ప్రజల సమస్యలకు పరిష్కారానికి నిరంతరం కృషి

**-జడ్పిటిసి ఇర్పా శాంత**

*చర్ల ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని జడ్‌పిటిసి ఇర్పా శాంత అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ పట్టభద్రుల ఎంఎల్‌సీ చింతపండు నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న)కు అమె ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఇటీవల జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఎంపీ పోరిక బలరాం నాయక్‌కి ఓటు వేసిన ఓటరు మహాశయులందరికీ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించిన గ్రాడ్యుయేట్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఎంపీ , పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన ప్రతి అభ్యర్థిని గెలిపించినందుకు ఓటరు మహాశయులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఎన్నికల సమయంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిమ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేఇ శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు టీపీసీసీ సభ్యులకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు, బూత్ కమిటీ సభ్యులకు, ఇన్చార్జిలకు అభినందనలు తెలియజేశారు.

## ఈనాడు అధినేత రామోజీరావుకు ఘననివాళి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

ఈనాడు సంస్థల అధినేత మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. పత్రికా అక్షరానికి కొత్త పుంతలు నేర్పిన రామోజీరావు మన నుండి భౌతికంగా దూరం కావడం బాధాకరమన్నారు. ఈనాడు సంస్థల ద్వారా అక్షరాలు జులిపిస్తూ ప్రజలను చైతన్యపరిచారని, ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యవస్థలో సానుకూల మార్పులు తెచ్చేందుకు కృషి చేశారని అభిప్రాయపడ్డారు. ఈనాడు పత్రికను స్థాపించి వేలాదిమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. జర్నలిజం వృత్తికి వన్నెతెస్తూ నిష్పక్షపాతంగా పత్రికాముఖంగా అన్యాయాలను ఎదిరిస్తూ ముందుకు సాగడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు.



# పట్టుదలకు పోకుండా కేసులను పరిష్కరించుకోవాలి





**మధిరరూరల్, జూన్ 8, ప్రభాతవార్త:**
కక్షిదారులు సంయమనం పాటించి సాధ్యమైనంతవరకు పట్టుదలకు పోకుండా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని మధిర మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ టి.కార్తీక్‌రెడ్డి సూచించారు. శనివారం మధిర కోర్టులో న్యాయమూర్తి కార్తీక్‌రెడ్డి అధ్యక్షతన మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ మెగా లోక్‌అదాలత్‌లో 931కేసులు పరిష్కారమయ్యాయి. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎక్సైజ్ కేసులతో సహా 174కేసులు పరిష్కారం కాగా రూ.1,06,370 జరిమానా విధించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 76కేసులు పరిష్కారం కాగా రూ.1,02,100 జరిమానా అలాగే ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోర్టులో 681కేసులు పరిష్కారం కాగా రూ.35,700జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ద్వితీయశ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం, కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఎన్.నాగలక్ష్మి, జె.భద్రయ్య, బార్ అధ్యక్షులు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతల గోపాల్, ఎన్.జనార్ధన్‌రావు, పల్లపోతుల కృష్ణారావు, టి.వెంకట్రావ్, కె.విజయ్‌కుమార్, ఎం.సతీష్, జె.రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. లోక్ అదాలత్‌కు సహకరించిన పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఎస్.దివి, బి.హనీషా, ఉపేందర్‌లను న్యాయమూర్తి అభినందించారు.

## గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం -వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**
ఆదివారం జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్ష సజావుగా నిర్వహించుటకు గాను జిల్లా నుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 9092 మంది అభ్యర్థుల కొరకు 17 కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. 17 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 25 పర్యవేక్షకులు, 5 రూట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతిస్తారని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేటులను మూసివేస్తారని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఎవరిని అనుమతించడం జరగదన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.



హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లయితే 3 కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టికెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకుని రావాలని తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లయితే పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు అని, పరీక్ష రాయడానికి(బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. పరీక్ష హాల్లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, క్యాలిక్యులేటర్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్, టాబ్లెట్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. అలాగే అభ్యర్థులు షూస్ కాకుండా కేవలం చెప్పులను మాత్రమే ధరించి రావాలని తెలిపారు. తర్వాత పరీక్ష పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 1 గంట వరకు ఎవరిని బైటికి పంపడం జరగదని, అభ్యర్థులు పరీక్ష రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్లడానికి వీలుగా ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ మాస్ కాపీ చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## ఇల్లందు మర్కోడు రహదారిపై సోమవారం నుండి నడవనున్న ఆర్టీసీబస్సు

**ఆళ్లపల్లి జూన్08 ప్రభాతవార్త:**



ఇల్లందు కొత్తగూడెం ఆర్టీసి డిపో మెనేజర్ బాణాల వెంకటేశ్వర్లు పోమావారం నుండి ఇల్లందు వయా ఆళ్లపల్లి మర్కోడుకి ఆర్టీసి బస్సు వస్తుని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా రోడ్లు ఉన్న బ్రిడ్జీలు ఉన్న ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇల్లందు నుండి ఖమ్మం వెల్లడానికి ఎన్నో ఇబ్బందులు పడెవారు ఇల్లందు మర్కోడు మద్యలో కాచినపల్లి ఎస్‌బీఐ బ్యాంకుకి ఆళ్లపల్లి మండల ప్రజలకు నిత్యఅవసర నిమిత్తం బ్యాంకుకు వెళ్ళాలంటే ప్రజలు ప్రవేటు వహనాలు తీసుకవెళ్లేవారు.మర్కోడు నుండి ఇల్లందు ఆర్టీసి బస్సు వేయడం వలన ప్రజలకు పట్టణప్రాంతాలకు వెల్లడానికి ఇబ్బందులు ఉండవు ఇల్లందు పట్టణంనుండి ఖమ్మం,మహబూబాద్ వరంగల్ త్వరగా ఇల్లదు వెల్లే ఆరీసీ నుండి ప్రజలు వెల్లే ప్రాంతాలకు త్వరగా చేరుకోవచ్చు ఏదిఏమైనా ఇని సంవత్సరాలకు ఇల్లందు నుండి మర్కోడు ఆర్టీసీ బస్సు వస్తుందనడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆర్టీసీ దిపో మెనేజర్ బాణాల వెంకటేశ్వర్లు ఇల్లందు డిపో ఆర్టీసి బస్సు ఉదయం7.30 గంటలకు ఇల్లందునుండి మద్యాహ్నాం 2.30 గంటలకు వస్తుందని తిరిగి ప్రయాణంలోమర్కోడు నుండి ఉదయం 9.30 గంటలకు సాయంత్రం 4.30 ని.ఆర్టీసీ బస్సు వస్తుందని అన్నారు. ప్రజలు ఆర్టీబస్సును సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

## జలపుష్పాలకు భలే గీరాకి ధర పలికిన కొర్రమేను





**కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలో శనివారం చేపల విక్రయాలు జోరుగా సాగాయి.మృగశిర కార్తెను పురస్కరించుకొని జనం చేపలను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేశారు.కొనుగోలుకు వినియోగదారులు పోటీలు పడటంతో జలపుష్పాలు యమగిరాకి పలికాయి.కొనుగోలును దృష్ట్యాలో పెట్టుకొని వ్యాపారులు కిలో చేపలను రూ.160 నుండి 250 వరకు, కొర్రమేను చేపలను కిలో రూ.300 నుండి 400 వరకు విక్రయించారు.గత ఏడాది కంటే ఈ ఏడాది చేపల విక్రయాలు రెట్టింపు దశకు చేరుకున్నాయి.మృగశిర కార్తెనాడు చేపలను తింటే మంచిదనే సామెతతో జనం భారీగా ధరలను సైతం లెక్కచేయకుండా కొనుగోలు చేయడం జరిగింది.చేపల ధరలు మునుపు ఎన్నడూ లేని విధంగా పెరగడంతో సామాన్యులు చేపల కొనుగోలుకు దూరంగా ఉండిపోయారు.గ్రామాల్లో చేపలు దొరకక పోవడంతో కొందరూ వినియోగదారులు పట్టణాలకు తరలివెళ్లి కొనుగోలు చేయడం జరిగింది.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించండి



**మధిరరూరల్, జూన్ 8, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని మడుపల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు తోట నర్సింహారావు కోరారు. శనివారం మధిర మునిసిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు మూడోరోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్‌మీడియంలో విద్యాబోధన, ప్రత్యేక పరీక్షల్లో శిక్షణ, ఆటల్లో నైపుణ్యాల పెంపుదలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, కంచిపోగు ఆదాం, పి.కిషోర్, ఎస్.రామిరెడ్డి, కె.బాబూ రావు, కె.కృష్ణయ్య, చిట్టిబాబు, ఏపీపీ చైర్మన్ కె.నాగమణి పాల్గొన్నారు.

## అందరి సమిష్టి కృషి, సహకారంతోనే తీన్మార్ మల్లన్న విజయం



**మధిరరూరల్, జూన్ 8, ప్రభాతవార్త:**
అందరి సమిష్టి కృషి, సహకారంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు సాధ్యమైందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించటం చాలా ఆనందంగా ఉందన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగుల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా మల్లన్న పనిచేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 30వేల ఉద్యోగాలు ఇచ్చి గౌరవించిందన్నారు. రాబోయే ఎంపీటీసీలు, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, ఆదూరి శ్రీనివాస్, బాణావత్ వెంకటరమణ, పులిబండ్ల చిట్టిబాబు, షేక్.జహంగీర్, నిడమానూరి వంశీకృష్ణ, పత్తేపురపు సంగయ్య, షేక్.బాజీ, బిట్రా ఉద్దండయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, మైలవరపు చక్రీ, ఆదిమూలం శ్రీనివాసరావు, దూదేకుల జానీ పాల్గొన్నారు.

## జర్నలిజానికి నిజమైన మార్గదర్శి రామోజీరావు - ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు



*కొత్తగూడెం టౌన్, జూన్ 8 - ప్రభాతవార్త:*
జర్నలిజానికి నిజమైన మార్గదర్శి రామోజీరావు అని ఎంతో మంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత ఈనాడుకే సొంతమని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో శినవారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఐజేయూ జాతీయ కమిటీ సభ్యుడు దుద్దుకూరి రామారావు, సీనియర్ ఐజేయూ నాయకఉలు జునుమాల రమేష్,వాహబ్, రాజేందర్, రాజేష్, నాగచారిలు పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈనాడు అధినేత రామోజీరావు అకాల మరణం పట్ల టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుందని అన్నారు. ఆయన మరణం పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కనుకు వెంకటేశ్వర్లు, ఈశ్వర్, దశరథ్ రజ్వా, భాస్కర్, పాపారావు, కుమార్, వాసు, విష్ణు, కీమత్, శేఖర్, నాగేశ్వరరావు, మహేష్, రాజా, మల్సూర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌పుట్ డీలర్స్‌కు ఫైనల్ పరీక్ష

*కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:*



ఇన్‌పుట్ డీలర్స్ (దేవీ) కోసం డిప్లమా ఇన అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షర్ సర్వీసెస్ 2022-23 ఏడవ బ్యాచ్‌కు శనివారం దేశీ 2024 ఫైనల్ పరీక్షను శనివారం నఇర్వహించారు. చుంచుపల్లి రామవరంలోని రైతువే దికలో సంవత్సరకాలం పాటు రైతాంగానికి సలహాలు ఇచ్చేవారిగా తీర్చిదిద్దడం కోసం వ్యవసాయ శాస్త్రవేత్తలు, కేవీకే ఇన్‌పుట్ డీలర్లకు తర్ఫీదు ఇచ్చారు. తర్వాత ఫైనల్ పరీక్షను నిర్వహించారు. ఈ ఫైనల్ పరీక్ష నిర్వహన, రికార్డుల పరిశీలన, వైవావోసీ కోసం హైదరాబాద్ కన్సల్టెంట్ మేనేజర్ శిల్పా, వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీరాంప్రసాద్, డీఏవో కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికరులు దీపక్, అరుణ్‌బాబులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రంజిత్, ఫెసిలిటేటర్ దేవీడ్ జయపాల్‌రావు, 40 మంది ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



*కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:*
తెలుగు ప్రజల చిరునవ్వు రామోజీరావుకు ఫిలింసిటీలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం నివాళులర్పించింది. శనివారం రామోజీఫిలిం సిటీలో రామోజీరావు మృతదేహాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. 1974లో విశాఖలో ఈనాడు పత్రిక ప్రారంభమై టెలివిజన్, చిత్ర పరిశ్రమ, సితార వీక్లీ, మార్గదర్శిని చిట్‌ఫండ్, ఈటీవీ పేరుతో ప్రజల ముఖంలో చిరునవ్వులు పూయించి లక్షల మందికి ఉపాధి కల్పించిన ఎన్నో మైలు రాళ్లను దాటిన ఆయనకు ఇవే మా ఘనమైన నివాళి అన్నారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, రత్నాకర్, సత్యం, పల్లె నరసింహా, పల్నాటి ప్రశాంత్‌లు ఉన్నారు.

## రామోజీరావు మరణం పత్రికారంగానికి తీరనిలోటు

*కొత్తగూడెం అర్బన్, జూన్ 8 - ప్రభాతవార్త:*



రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటని టీజేఎఫ్ నాయకులు అన్నారు. చెరుకూరి రామోజారీవు భారతీయ వ్యాపారవేత్త అని, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, తెలుగు దినపత్రిక ఈనాడుకు వ్యవస్థాపకుడు అని, ఆయన స్థాపించిన రామోజీ గ్రూపు ఆధీనంలో ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిలింసిటీ అని అన్నారు. 2016లో భారత ప్రభుత్వం తనకు దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్‌తో సత్కరించిందని అన్నారు. ఇటువంటి మహనీయుడు మరణం తీరని లోటని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి షఫీ, టెంజు అధ్యక్షుడు రవి, కార్యదర్శి నర్సింహారావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో పులిహోర పంపిణీ



*కొత్తగూడెం లీగల్, జూన్ 8 - ప్రభాతవార్త:*
ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే రాజమార్గమని సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌కు వచ్చిన వారికి కొత్తగూడెం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహో, మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జితో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, మెజిస్ట్రేట్‌లు రామారావు, సాయిశ్రీ, శివనాయక్, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి లాయర్స్ యూనియన్ నివాళి

*కొత్తగూడెం లీగల్, జూన్ 8 - ప్రభాతవార్త:*
ఈనాడు అధినేత రామోజీరావు మృతికి ఆలిండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఐలూ తరపున జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ 50 సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో ఒక స్థానిక చిన్న పత్రికగా ప్రారంభం అయిన ఈనాడు, నాలుగేళ్ల వ్యవధిలోనే హైదారబాద్, విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల నుంచి వెలువడి లక్ష సర్క్యులేషన్ గలిగిన పత్రికగా అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. వాడుక భాషలో వార్తలు ముద్రించడం, తాజా వార్తలు తెల్లారేలోపు పాఠకులకు చేర్చడం, వ్యక్తుల పేర్ల ముందు వెనుక అనవసరనమైన గౌరవాలను తొలగించడం ఈనాడు ప్రారంభిస్తే, ఆ తర్వాత అది జర్నలిజం యొక్క విధానంగా మారిపోయిందని మక్కడ్ అన్నారు. ఈనాడు తొలిరోజుల్లో వామపక్ష మేధావులను, రచయితలను రామోజీరావు ఈనాడులో రిక్రూట్ చేసుకున్నారని, అభ్యుదయ భావాలతో పాఠకులను ఆకట్టుకొని పత్రికను అనతికాలంలోనే శరవేగంతో అభివృద్ధి చేసే వ్యూహంలో రామోజీరావు సఫలీకృతులయ్యారని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో శివరాంప్రసాద్, కటకం పుల్లయ్య, కిలారు పురుషోత్తమరావులు ఉన్నారు.

## గ్రూప్ I పరీక్షలకు పటిష్ట బందోబస్తు - ఏసీపీ దేవేందర్ రెడ్డి

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*
ఆదివారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే గ్రూప్ 1 పరీక్షలకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పోలీసులకు పరీక్ష ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పరీక్ష రాయబోయే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు కూడా పోలీసుల సహాయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిఐ సత్యనారాయణ రెడ్డి, సిఐలు సతీష్, సంజీవ, హనుమకొండ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణిలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం



*కొత్తగూడెం సింగరేణి, జూన్8 - ప్రభాతవార్త:*
సింగరేణిలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సింగరేణి జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్.సీ బీఆర్.దీక్షితులు తెలిపారు. గత మార్చి 15న విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ (నంబర్ 02 బై2024)కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ సాంకేతిక కారణాలతో వాయిదా పడిన విషయం విదితమే. సమస్యను పరిష్కరించిన నేపథ్యంలో ఈనెల 10న మధ్యాహ్నం 12గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 సాయంత్రం 5గంటల వరకు అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు.

-దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఉద్యోగాలుః మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఇఅండ్ఎం), మేనేజ్‌మెంట్ ట్రైనీ (సిస్టమ్స్), జేఎంఈటీ, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ (ఎలక్ట్రికల్), అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ (మెకానికల్), ఫిట్టర్ ట్రైనీ, ఎలక్ట్రిషియన్ ట్రైనీ ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కొరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్ రాజకుమారి





*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 8 - ప్రభాతవార్త:*
ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ రూమ్స్, పెయింటింగ్, టాయిలెట్స్ పనులను కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి పరిశీలించారు. హెచ్‌ఎం జరీనాతో మాట్లాడారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాల పున:ప్రారంభం నాటికి సిద్దంగా ఉంచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందించడం కోసం పిల్లలకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా ఉండేందుకు తనవంతు కృషి ఎప్పటికీ ఉంటుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు.

## రామోజీరావు మృతికి టీఎన్‌జీవో నివాళి

*కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:*
ఈనాడు వ్యవస్థాపక సంపాదకులు చెరుకూరి రామోజీరావు మృతికి టీఎన్‌జీవో ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, కార్యదర్శి కంచర్ల సాయిభార్గవ్ చైతన్యలు ఉన్నారు.

-

# సామాన్య కుటుంబం నుంచి ప్రపంచస్థాయికి
# ఎదిగిన ధీరుడు రామోజీరావు

## - డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:
సామాన్య కుటుంబంలో జన్మించి నేడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ధీరోదాత్తుడు రామోజీరావు అని డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త చెరుకూరి రామోజీరావు శనివారం తెల్లవారు జామున మరణించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయ్యప్పనగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామోజీ పేపర్‌బాయ్‌గా జీవనం మొదలుపెట్టి కిరణ్‌యాడ్ ఏజెన్సీ, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ఈనాడు, అనావృరణ, సితార, చతుర పత్రికల స్థాపన, విశాఖలో త్రీస్టార్ డాల్ఫిన్ హోటల్, ఉషాకిరణ్ మూవీస్ సంస్థ, ఈటీవీ పది ప్రాంతీయ ఛానళ్ల లాంటి పలు వ్యాపారాలు చేశారన్నారు. ప్రపంచానికే తలమానికంగా రామోజీ ఫిలింసిటీ స్థాపించి ఘనతకెక్కారన్నారు. ఆయన మృతి దేశం, తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు కొత్వాల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, ఎల్‌డీఎం బదినద కిషోర్, జమ్ముల సీతారాంరెడ్డి, అయితా గంగాధర్, కాల్వ భాస్కర్‌రావు, సాదం రామకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, భూక్యా గిరిప్రసాద్, భువన సుందర్‌రెడ్డి, కాపరినత వెంకటాచారీ, పూసల నరహరి, మిర్యాల కమలాకర్, యమహా రమేష్, బత్తుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శిరసాని రమణ, చాంద్‌పాషా, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, గంధం నరసింమారావు, ఖాజామియా, రెహమాన్, కరీం, భట్టు వీరు, వై.వెంకటేశ్వర్లు, సూర్య కిరణ్, బాబు, అశోక్, ఎస్‌బీఐ చారి, శేఖర్, కొత్తపల్లి రవి, కుట్టి వెంకటేశ్వర్లు, పిటేటి నరేష్, కాటి కృష్ణ పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
### - డీఎస్పీని కలిసిన పాల్వంచ విలేఖరులు



పాల్వంచ క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:
జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పనిచేస్తున్న నమస్తే తెలంగాణ దినపత్రిక విలేఖరి జలగం సుభాష్‌పై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్‌ను విలేఖరులు కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందించారు. పూర్తి విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. డీఎస్పీ స్పందిస్తూ... స్వయంగా విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జరనలిస్టులు చంద్ర నరసింమారావు, ముత్యాల శేఖర్, సుభాని, తోట రామకృష్ణ, సంజీవ్‌కుమార్, క్రాంతి, తోట శ్రీనివాస్, వెంగళరావు, కొప్పుల రవీందర్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## మృగశిర సందర్భంగా చేపలకు పెరిగిన డిమాండ్



పాల్వంచ, జూన్ 8 - ప్రభాతవార్త:
రోహిణికార్తె ఎండల తీవ్రతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు శనివారం నుంచి మృగశిర కార్తె ప్రవేశించడంతో ఆనవాయితీగా వస్తున్న చేపల పండుగను జరుపుకున్నారు. మృగశిర కార్తె రోజున చేపలు తింటే శరీరానికి మంచిదని తెలిసిన వారంతా చేపల కోసం ఎగబడ్డారు. పాల్వంచలోని మార్కెట్ ఏరియా, బస్టాండ్ సెంటర్, దమ్మపేట సెంటర్, పాత పాల్వంచ, కిన్నెరసాని రోడ్ ఇలా ప్రధాన కూడళ్లలో వ్యాపారస్తులు చేపలను విక్రయించారు. ధర కూడా బాగానే పెంచారు. కిలో రూ.200 ఉండటంతో ప్రజలు కొనుగోలు చేసేందుకు బారులు తీరారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## మల్లన్న ఘన విజయం- ఎడవల్లి ఆధ్వర్యంలో సంబురాలు




పాల్వంచ, జూన్ 8 - ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం పాల్వంచలో సంబురాలు నిర్వహించారు. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గొంతుకగా మారి ఎన్ని ఇబ్బందులు వచ్చినా వెనకడుగు వేయకుండా కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనను, బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను నిలదీసిన ప్రశ్నించేఉ గొంతుక గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తలొగ్గకుండా తెలంగాణ ప్రజల తరపున నిలబడిన వ్యక్తి అని తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ఆయనను గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పొత్తు ధర్మం పాటించి సహకరించిన సీపీఐ, సీపీఎం, టీజేఎస్, టీడీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తీన్మార్ మల్లన్న విజయంలో ప్రతీ ఒక్కరి భాగస్వామనయం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జలీల్, వీరయ్య చౌదరి, గద్దల రమేష్, చారి, కట్టా సోమయ్య, పెంకి శ్రీను, దొప్పలపూడి సురేషన, యమహా రమేష్, చింతా నాగరాజు, చెన్నమల్లు, షఫీ, భానుతేజ, రాములు నాయక్, దేవీలాల్,నాగిరెడ్డి, కుమార్, నాగరాజు, రవీందర్, రంగయ్య, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి ఎడవల్లి సంతాపం



పాల్వంచ క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:
ఈనాడు సంస్థల యజమాని రామోజీరావు మరణవార్తకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడవల్లి కృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కోలుకుంటారని భావించామని, అక్షర యోధుడు రామోజీరావు అని అన్నారు. తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో మనోవేదనకు గురయ్యామని, అస్వస్తతో ఆస్పత్రిలో చేరారని తెలిశాక కోలుకుంటారని భావించామని, రామోజీరావు ఒక లేరనే వార్త ఆవేదన కలిగించిందన్నారు.



ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తున్నామన్నారు. పాల్వంచలో జరిగిన సంతాప కార్యక్రమంలో జలీల్, రాజమల్లు, చావా వీరయ్య చౌదరి, చారి, కట్టా సేటమయ్య, దొప్పలపూడి సురేష్, యమహా రమేష్, చింతా నాగరాజు, గద్దల రమేష్, శ్రీను, షేక్ షఫీ, యమన భాను, చెన్నమల్లు, కుమార్, రవిగౌడ్, నాగరాజులు ఉన్నారు.

# నేటి నుండి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సంబంధించిన షెడ్యూల్ విడుదల అయ్యింది. ఎన్నికల కోడ్ నిన్నటితో ముగియడంతో నేటి నుండి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పదవీ విరమణకి 3 సంవత్సరాలలోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుండి మినహాయింపు ఇచ్చింది. ప్రభుత్వం పండిట్, పీఈటీ పోస్టులలో అప్‌గ్రేడేషన్ చేస్తున్నట్లు తెలిపారు. మల్టీ జోన్ 2లో హెచ్‌ఎం ప్రమోషన్, మల్టీ జోన్ 1లో స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌తో షెడ్యూల్ మొదలు కానుంది. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ అయితే ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుండి మళ్ళీ మొదలు కానున్నాయి బదిలీలు. టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 8వ తేదీ నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. మల్టీ జోన్ వన్‌లో జూన్ 8 నుండి 22 వరకు బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయి. మొత్తం 15 రోజుల వ్యవధిలో ప్రక్రియ పూర్తి కానుంది. మల్టీ జోన్ 2లో జూన్ 9 నుండి 30 వరకు ప్రక్రియ సాగనుంది. ఇందులో ఏకంగా 22 రోజులలో పూర్తి ప్రక్రియ జరగనుంది.

# ఇది చెరువుకాదు... జాతీయ రహదారి..



**చుంచుపల్లి, జూన్ 8 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన విద్యానగర్‌కాలనీ జాతీయ ప్రధాన రహదారి మాయమైంది... శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జాతీయ రహదారిపైకి భారీగా వరదనీరు చేయడంతో మోకాళ్లలోతు వరకు వర్షపునీరు నిలిచింది. ఏంటి.. ఇక్కడ జాతీయ రహదారి ఉండాలి కదా... ఏమైంది... నిన్నమొన్నటి వరకు ఉందిగా అంటూ ప్రజలు, వాహనదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే భారీ వర్షం కారణంగావరదనీరంతా రోడ్డుపైకి రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రోడ్డుపైకి వచ్చిన నీరు ఎటూ వెళ్లేందుకు దారి లేక అలానే ఉన్నాయి. బైక్‌లు, ఆటోల వారు చాలా ఇబ్బందులు పడ్డారు. రహదారి పక్కన డ్రైనేజీ ఉన్నా కానీ వాటిని షాపుల వారు



మూసివేయడం వల్లనే ఏమో కానీ నీరంతా చేరడంతో జాతీయ రహదారి చెరువును తలపించింది. కేవలం ఒక గంట సేపు కూడా కురవని వర్షానికే ఇలా ఉంటే ఇంకా వర్షాకాలం ప్రారంభమైతే పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు చొరవ చూపించి నీరు నిలవకుండా చూడాలని కోరుతున్నారు.



# వాహనాలను చోరీ చేస్తున్న ముఠా అరెస్టు

**- మూడు ఆటోలు, ఒక కారు, ఒక బైక్ స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్**

**కొత్తగూడెం క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:** వాహనాలను దొంగిలించే ముఠాను వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్న వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని సీఐ కరుణాకర్ తెలిపారు. కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది. ఈ ముఠాలో వీఎంబంజర, పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను అనే వ్యక్తులు విద్యానగర్‌కాలనీ, చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. వీఎంబంజరకు చెందిన ముత్యాలరావు, శివరాం, కోటయ్య, గద్దల శివ, లక్ష్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస చోరీలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను, బైక్‌లను, కార్లను దొంగలించి అమ్ముకొని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు. ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు. వీరు అందరూ కార్లలో తిరుగుతూ చోరీలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు. వీరందరినీ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు చెప్పారు. పట్టుబడిన వీరి వదనద నుంచి ఒకకారు, మూడు ఆటోలు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

# జిల్లా కేంద్రంలో మృగశిర చేపల సందడి




**కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:** మృగశిర కార్తె ప్రారంభం రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. మృగశిర కార్తీకం( మృగశిర కార్తె) మృగశిర నక్షత్రం ద్వారా సూర్యుని ప్రవేశం, సంచారాన్ని సూచిస్తుంది. ఇది సాధారణంగా ప్రతీ ఏడాది జూన్ 7 లేదా 8 తేదీల్లో వస్తుంది. హిందూ క్యాలెండర్ ప్రకారం మృగశిర కార్తె వర్షాకాలం ప్రారంభ్యానికి సూచిస్తుంది. మృగశిర కార్తె నాడుచేపలు తింటే శ్వాసకోశ రుగ్మతలు నయమవుతాయని లేదా ఉపశమనం కలుగుతుందని నమ్ముతారు. దీంతో శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో తెల్లవారు జాము నుంచే చేపల కోసం బారులు తీరారు. సాధారణ రోజుల కంటే శనివారం నాడు చేపలకు ధర ఎక్కువగానే పలికింది.అయినా సరే ప్రజలు మాత్రం కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చారు. కొత్తగూడెం హెడ్డాఫీస్ సంత, పెద్దబజార్ రైల్వే స్టేషన్ పక్క సందులో, పాల్వంచ, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీనమదేవిపల్లి, రుద్రంపూర్‌లోని ప్రధాన సెంటర్లలో చేపల కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

# సింగరేణి లాభాల వాటా 35 శాతం ప్రకటించాలి

**- సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్**

**రుద్రంపూర్, జూన్ 8 - ప్రభాతవార్త:** సింగరేణి లాభాల వాటా 35 శాతం ప్రకటించాలని, 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు కావస్తున్నా కోడ్ మూలానా ఇప్పటి వరకు ప్రకటించని లాభాల వాటా కోడ్ ముగిసిన నేపధ్యంలో వెంటనే ప్రకటించాలని సీఎండీ బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలిసి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 33 వేల కోట్ల బిజినెస్ జరిగి రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని, దానిలో 32 శాతం అంటే రూ.711.18 కోట్ల రూపాయలు చెల్లించారు.



కొత్తగా బలరాం సీఎండీ బాధ్యతలు చేపట్టక ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కార్మిక కష్టపడి రికార్డు స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని, అందుకు గాను రూ.37 వేల కోట్ల బిజినెస్ జరిగిందని, దీనికి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు సాన్నధ్యంలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈసారి లాభాల వాటా 35 శాతం ప్రకటించాలని కోరారు.



# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 8 - ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందని అన్నారు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారని, కానీ ప్రభుత్వం కుల గణన చేయకుండాన రిజర్వేషన్ పెంపున పరిగణలోకి తీసుకోకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని చూస్తోందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని, దానికి అనుగుణంగా విధులు కేటాయించాలని కోరారు. బీసీలంతాపార్టీలకు, కులాలకు అతీతంగా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచే దుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

# రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిద్దాం

**- వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి పిలుపు**


**కొత్తగూడెం అర్బన్, జూన్ 8 - ప్రభాతవార్త:**



ఆలిండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో జీవో 3, జీవో 33రిజర్వేషన్ సాధన కోసం రేవంత్ సర్కార్‌పై ఉవ్వెత్తున ఉద్యమిద్దామని, మన రిజర్వేషన్లు మనకు దక్కే వరకు అలుపెరగని పోరాటాలు చేద్దామని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి పిలుపునిచ్చారు. ఆలిండియా బంజారా సేవాసంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మా గిరిజన రిజర్వేషన్లను కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్ఠతవంతంగా అమలు జరపని ఎడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలతో పాటు రిలే దీక్షలను కూడా నిర్వహించడానికి, మిలిటెంట్ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. మా గిరిజనుల సమస్యలను పరిష్కరించేయడంలో రేవంత్ సర్కార్ తాత్సారం చేయాలని చూస్తే ఊరుకోబోమని, అదే విధంగా రిజర్వేషన్లు అమలు జరపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ రౌండ్‌టేబల్ సమావేశంలో ఐక్యరాజ్యసమితి సభ్యుడు జోగురాం, టీఎస్‌టీటీఎఫ్ నుంచి ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, హాతీరాం నాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర నాయకులు బిక్కు నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, నాగేశ్వరరావు, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు లక్ష్మణ్, యూటీఎఫ్ నుంచి బాలు, పీఆర్‌టీయూ నుంచి సర్కార్, హరి, రాందాస్, ఎల్‌ఎస్‌వో నుంచి మోహన్, మంగీలాల్ నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డీఈవోకు కృతజ్ఞతల వెల్లువ

**ఖమ్మం, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మను టీయూడబ్ల్యూ(టీజేఎఫ్) జర్నలిస్టు యూనియన్ పక్షాన వినతిపత్రం సమర్పించారు. తక్షణమే స్పందించిన డీఈవో శనివారం జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రియాతీ కల్పిస్తూ సర్క్యూలర్‌ను జారీ చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూ(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన మాదినేని

**- పలు అవార్డులకు సైతం ఎంపికైన పాఠశాల..**

**- మా ఆలనా పాలనా ఎవరు చూస్తారని ప్రశ్నిస్తున్న మొక్కలు..**

**తల్లాడ, ప్రభాతవార్త**



కొందరు ఉపాధ్యాయులు బదిలీల్లో భాగంగా పాఠశాలల్లో చేరగానే పాఠశాలలు మూతబడతాయి. మరి కొందరు విద్యాబోధనకు స్వస్తి పలికి భజన చేస్తుంటారు. వీటికి భిన్నంగా పదమూడు సంవత్సరాల నుండి సమస్యాత్మక గ్రామమైన అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో జంతు, వృక్ష శాస్త్ర ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు బదిలీల్లో భాగంగా కొణిజర్ల మండలం, పెద్ద గోపతి జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీ అయ్యారు. దీంతో అన్నారుగూడెం పాఠశాలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దడమే గాక, పాఠశాలల్లో కూర్చోవడం కోసం దాతల సహకారంతో ఎత్తు బల్లలు ఏర్పాటు చేయడం, ఆవరణలో సరస్వతి దేవి విగ్రహం, సమావేశాల కోసం వేదిక ఏర్పాటు చేయడం, త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఓ ఎత్తయితే, ప్రకృతి ప్రేమికుడిగా తోటి ఉపాధ్యాయుల చొరవతో ట్రీ గార్డులు ఏర్పాటు చేసి, మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ ఏడాది స్వచ్ఛ అవార్డు కూడా అందుకోవడంతో మాదినేని కీలకంగా మారారు. పర్యావరణ పరిరక్షణ కోసం తాను ముందుండి తోటి ఉపాధ్యాయులను చైతన్యపరిచి తమ పేర్లతో ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తే వాటిని చూసి గ్రామస్థులు కూడా ముందుకు వస్తారనే ఉద్దేశంతో ఉపాధ్యాయులను భాగస్వాములను చేసిన తీరు అభినందనీయం. మాదినేనికి నాయకత్వపు లక్షణాలు ఉండటం, గ్రామంలో ప్రధాన నాయకుల మధ్య ఆధిపత్య పోరు ఉన్నా పాఠశాల అభివృద్ధిలో నాయకులను సమన్వయం చేస్తూ పాఠశాల అభివృద్ధిలో కూడా భాగస్వామ్యం చేసిన తీరును సమర్ధవంతంగా తమ విధులు నిర్వర్తించారని చెప్పవచ్చు. ఎందుకంటే సాధారణంగా ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి డబ్బులు ఖర్చుచేయడమంటే సాధారణ విషయం కాదు. అందుకు తోడు భార్యాభర్తలు ఉపాధ్యాయులైతే మరో విధంగా ఉంటుంది.

**చేతన్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు...**

సేవా కార్యక్రమాలకు తాను ఆర్థికంగా తోడ్పాటునందిస్తూ తన స్నేహితులు, చేతన ఫౌండేషన్ సహకారంతో పేదలకు కుట్టు మిషన్లు, పరీక్షల సమయంలో ప్యాడ్లు, పాఠశాలల ప్రారంభంలో బ్యాగ్, నోట్ బుక్స్ పంపిణీ చేయడంలో చూపిన చొరవను గుర్తు చేయాల్సి ఉంది.

**కలెక్టర్ నుంచి అభినందనలు అందుకున్న మాదినేని....**

నాటి కలెక్టర్ ఆర్వి కర్ణన్, రాష్ట్ర అటవీ శాఖ అధికారి రఘువీర్‌లు అన్నారుగూడెం పాఠశాలను సందర్శించి, ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న మొక్కలను చూసి, మాదినేనిని అభినందించడంతో పాటు రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు.

**మా సంరక్షణ బాధ్యత ఎవరు తీసుకుంటారు..?**

**ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్న పచ్చటి మొక్కలు...**

పాఠశాలలో మొక్కలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా తీర్చిదిద్దిన మాదినేని బదిలీపై వెళ్తుండగా రేపటి నుండి తమ ఆలనా పాలనా ఎవరు చూసుకుంటారని నోరులేని మొక్కలు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నాయి. మానవాళి మనుగడకు తాము ఎంతో దోహదపడుతున్నామని, పది సంవత్సరాల పాటు తమను పెంచిన ప్రేమికుడు బదిలీపై వెళుతుండగా మమ్మల్ని అనాధలు చేస్తారా.. ఆదుకుంటారా.. అని ప్రశ్నిస్తుండగా దీనిపై ఉపాధ్యాయులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

**మంచి స్వభావం ఉన్న మాదినేని...**

**ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు**



అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో గత పదమూడు సంవత్సరాల నుండి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మాదినేని మంచి స్వభావంతో పనిచేస్తుండగా గ్రామస్థులతో పాటు



విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆదరిస్తున్నారని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. పేరుకే ఉపాధ్యాయుడిగా ఉన్నా సహాయం చేయడంలో గుర్తింపు పొందారని, తాను చేసిన పనిని, మరొకరికి చెప్పకుండా అటు ఉపాధ్యాయులతో, ఇటు ఉపాధ్యాయులతో కోఆర్డినేషన్ చేస్తూ గుర్తింపు పొందారని అన్నారు. పాఠశాలలో సీసీ రోడ్లు నిర్మించాలని, గ్రామస్థుల కంటే తానే తనపై ఒత్తిడి తెచ్చి, రోడ్డు వేయించారని గుర్తు చేశారు.

**ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారు...**

**తుమ్మపల్లి రమేష్....**



అన్నారుగూడెం పాఠశాలలో మాదినేని నరసింహారావు వన్నె తెచ్చారని కాంగ్రెస్ నాయకుడు తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ప్రతి రోజు పాఠశాలకు వచ్చి బోధించడంతో పాటు అన్నారుగూడెం పాఠశాల రూపు రేఖలు మార్చారని, గతంలో అన్నారుగూడెం పాఠశాల అంటే ఉపాధ్యాయులు వచ్చే వారు కారని, ఆ లోటుని మాదిరాజు భర్తీ చేశారని గుర్తు చేశారు.

---

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

**-ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలి**

**-అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు**

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త :**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు అన్నారు. పోలీసు కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు శనివారం వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులందరితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీసీపీ ప్రసాదరావు మాట్లాడుతూ .. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేస్తే ఆర్థికంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుంది కావున నకిలీ విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, కృత్రిక కొరత సృష్టించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా విత్తనాల కొరత లేదనే విషయాన్ని రైతులకు భరోసా కల్పిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అనాన్నరు. ఇప్పటికే అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశామని అన్నారు. రైతులు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో టాస్క్‌ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో వీడియోగ్రాఫీ చేయడం ఎవిడెన్స్/ఆధారంగా ఉంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి ఏడిఏలు శ్రీనివాస్, నరసింహారావు, విజయచందర్, కరుణశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి, ఏవో కిషోర్, సీఐ స్వామి పాల్గొన్నారు.

---




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# అక్షర యోధుడు రామోజీరావు

**-ఆయన మరణం పత్రికా రంగానికి సమాజానికి తీరని లోటు**

**-రామోజీకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఘననివాళి**

**ఖమ్మం వార్త ప్రత్యేక ప్రతినిధి :**

ఈనాడు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత చెరుకూరి రామోజీరావు అక్షర యోధుడని, లక్ష్యసాధనలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప బహుముఖ ప్రజ్ఞ కలిగిన మేధావి అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రామనారాయణ అన్నారు. రామోజీరావు మరణం పత్రిక రంగానికే కాక, ఈ సమాజానికి తీరని లోటని ఆయన అభిప్రాయపడ్డారు. రామోజీరావు మరణించిన సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టు సంఘం నాయకులతో పాటు జర్నలిస్టులంతా ఘనంగా నివాళులు అర్పించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ .. రామోజీరావు పత్రిక రంగంలో సరికొత్త విప్లవాన్ని సృష్టించారని అన్నారు. ఆ పత్రికలో ఏదైనా ఒక వార్త వచ్చింది అంటే దాన్ని ఒక గెజిట్‌తో సమానంలో అధికారులు చూసిన సందర్భాలు ఉన్నాయన్నారు. నిజాలను రాయాలని రామోజీరావు పట్టుదల వల్ల రామోజీ అంటే ఒక నమ్మకం అనే ముద్ర పడిందని ఆయన పేర్కొన్నారు. సామజిక చైతన్యం ప్రజల్లో తెచ్చేందుకు ఆయన స్వయంగా ఉద్యమాల్లో కూడా పాల్గొన్నారని గుర్తు చేశారు. మద్యపాన నిషేధం ఉద్యమ సమయంలో ఖమ్మంలో ఆయన మూడు రోజుల పాటు ఉండి స్వయంగా ఉద్యమ సమయంలో ఖమ్మంలో ఆయన మూడు రోజుల ఉండి స్వయంగా ఉద్యమంలో పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పత్రికా రంగంతో పాటు వ్యాపార రంగం, సాంస్కృతిక విప్లవాన్ని తెచ్చే దిశగా సినిమా రంగంతో పాటు అనేక రంగాల్లో అసాధారణ విజయాలు సాధించారని కొనియాడారు. రామోజీ గ్రూప్ సంస్థల ఉద్యోగ, ఉపాధి ద్వారా అనేక కుటుంబాలు బాగుపడ్డాయన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఎలక్ట్రానిక్‌మీడియా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు నలజాల వెంకట్రావు, ఖమ్మం నగర అధ్యక్షుడు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మైస పాపారావు, జిల్లా నాయకులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎన్.శివ, కే.గోపి మొయినుద్దీన్, నామ పురుషోత్తం, కే.వెంకటేశ్వర్లు, కళ్యాణ్, చక్రవర్తి, నాగేందర్‌రెడ్డి, మధులత, ఈనాడు సీనియర్ పాత్రికేయులు అర్జున్‌రెడ్డి మాట్లాడారు.కాగా రామోజీరావు సేవలు, ఈనాడు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివ, భూపాల్, మాటేటి వేణుగోపాల్, ఈనాడు విలేకరులు లాల, శేషవర్ధన్‌రెడ్డి, ఉపేందర్ (ఈటీవీ), పవన్ తదితరులు పాల్గొన్నారు.




## లాభాలవాటా 35శాతం ప్రకటించాలి

**-సింగరేణి సీఅండ్ఎండీకి ఐఎన్‌టీయూసీ రాష్ట్రనేత జనక్‌ప్రసాద్ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



2023-24 సంవత్సరానికి సింగరేణి సంస్థలో లాభాల వాటా 35శాతం ప్రకటించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ శనివారం హైదరాబాద్‌లో సంస్థ సీఅండ్ఎండీ బలరాంనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు కావస్తున్నా లాభాలవాటా ప్రకటించలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో వెంటనే లాభాలవాటా ప్రకటించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డుస్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని, అందుకుగాను రూ.37వేలకోట్ల వ్యాపారం జరిగిందని, దీనికి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని, గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి రికార్డుస్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం లాభాలవాటా 35శాతం ప్రకటించాలని ఆయన సీఅండ్ఎండీని కోరినట్లు తెలిపారు.

## కట్టువాగు, మొట్లవాగుల్లో పూడికతీత పనులు నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు కర్నె రవి వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



మణుగూరు పట్టణంలోని ప్రధానరహదారి పక్కన ఉన్న మొట్లవాగు, కట్టువాగుల్లో పూడికతీసి చెత్తను తొలగించాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె రవి శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా వాగుల్లో చెత్తాచెదారంతో పాటు పెద్దఎత్తున మట్టి పేరుకుపోయి ఇండ్లలోకి వరదనీరు వచ్చే ప్రమాదం ఉందని, సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే వాగుల్లో పూడిక తీసి పిచ్చిచెట్లు, చెత్తను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## రామోజీరావు మృతిపట్ల సంతాపం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



ఈనాడు గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. మీడియా రంగంలో విలువలతో కూడిన ఒరవడికి, ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు రామోజీరావు అని ఎమ్మెల్యే పాయం గుర్తుచేశారు. ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగురాష్ట్రాలకు తీరలిలోటని, మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

## అంతర్గతరోడ్లను అభివృద్ధిచేయాలి

**- మణుగూరు ఏరియా ఏజీఎం(సివిల్)కు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీ, మల్లారం, కూనవరం కాలనీలలో అంతర్గతరోడ్లను అభివృద్ధిచేయాలని కోరుతూ శనివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ముకేష్, వినయ్‌కుమార్, రేవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



మణుగూరు ఏరియా ఎంఎంసీ లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు మేదరి పద్మ ఆధ్వర్యంలో శనివారం అశ్వాపురం మండలం ఆరీఫాఅండ్‌రోష్ని వృద్ధాశ్రమానికి 50కేజీల బియ్యం, పండ్లు, స్వీట్లు వితరణగా అందజేశారు. తన కొడుకు పవన్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమానికి వితరణ అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పావని, మంగీలాల్, వెంకటేష్, షేక్ షహనాజ్, షేక్ మెహరాజ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో పనులు నిర్వహిస్తున్న హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్‌సీస్ ప్రైవేటు కంపెనీ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, తక్షణమే మానుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికచట్టాల ప్రకారం వేతనాలు అడిగితే వేదింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రశ్నించిన కార్మికులను పనిలోనుంచి తొలగించడం జరుగుతుందన్నారు. అనేకమార్లు కంపెనీ యాజమాన్యాన్ని కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, చట్టప్రకారం వేతనాలు అందజేయాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రోజుకు 12గంటలు కార్మిక చట్టవిరుద్ధంగా పని చేయించుకుంటున్నారని, అలాంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఎస్వోటూ జీఎంకు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏరియా కార్యదర్శి ఆదెర్ల సురేందర్, జీవీ, అవినాష్, జావిద్, శివ తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ సంబరాలు

**-తీన్మార్ మల్లన్న గెలుపుపట్ల మున్నూరుకాపుల హర్షం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మణుగూరు పట్టణంలో పినపాక నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆనందంతో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, గోపిశెట్టి శివయ్య, రామనర్సయ్య, ఆవుల సర్వేశ్వరరావు, మల్లి సారంగపాణి, టి.వెంకటేశ్వర్లు, తూపూడి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, సుధాకర్, ఆవుల కనకయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కమలాపురం గ్రామస్తులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



మణుగూరు మండలం కమలాపురం గ్రామానికి చెందిన 20మంది మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, గుడిపూడి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూసుమంచి మండలం పెరికసింగారంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గోదావరి వరద వలన తమ ఇండ్లు మునిగిపోతున్నాయని, గత నాలుగు సంవత్సరాల క్రితం రోడ్డు పక్కన ఇండ్లు కట్టుకున్నామని వాటిని దౌర్జన్యంగా ఫారెస్ట్ అధికారులు కూల్చి వేస్తున్నారని మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి వారిని ఇబ్బంది పెట్టవద్దని ఫారెస్ట్‌శాఖ అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు.

## శ్రీమాలకొండయ్య ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8 :*



మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మాలకొండయ్య ఆస్పత్రిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మంచి వైద్యసేవలు అందజేయాలని, నూతనంగా ఆస్పత్రి ఏర్పాటుచేసిన డాక్టర్ మాలకొండయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో సీటు సాధించిన రవీంద్ర స్కూల్ విద్యార్థిని

*అశ్వాపురం,జూన్08,ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ ఏకలవ్య పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో అశ్వాపురం రవీంద్ర స్కూల్‌కు చెందిన సోడె తన్విక సత్తా చాటి సీటు సాధించింది. గొల్లగూడెం పంచాయతీలోని సర్వాయిపాడు బంజరకు చెందిన సోడె మహేష్-నాగమణి దంపతుల ఏకైక కూతురైన తన్విక చిన్నప్పటినుండి చదువులో చురుకుగా వుంటోంది.ఏకలవ్యలో సీటు సాధించిన తన్వికను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ సిబ్బంది అభినందించారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న మహారాజ్ పేరు పెట్టాలి

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

జనగామ జిల్లాకి సర్దార్ సర్వాయిపాపన్న మహారాజ్ పేరు పెట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు గండి గిరిగౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసినందున జనగామ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ పేరు ఎట్టేందుకు జీవో జారీ చేయాలన్నారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ ఆత్మీయ సమావేశంలో గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మోపెడ్లు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చనందునే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 12 శాతం ఉన్న గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించారని పేర్కొన్నారు.



ప్రజాపాలన అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గౌడ కులస్తుల సంక్షేమం కోసం మోకులు, మోపేడ్‌లు, అందించాలన్నారు. ఎక్స్‌గ్రేషియా ఎంపికకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తివేయాలని, గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని తాడి కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలని రమేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

-మోకు దెబ్బ పట్టణ ఉపాధ్యక్షులుగా కోటేశ్వర్‌గౌడ్....

నర్సంపేట పట్టణానికి చెందిన గుండెబోయిన కోటేశ్వర్(కోటి)గౌడ్‌ను మోకుదెబ్బ పట్టణ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామకం పత్రం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జులూరి హరిప్రసాద్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరిగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన కోటిగౌడ్, గుండెబోయిన మండల అధ్యక్షులు తడుక కొమురయ్యగౌడ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్‌గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు బొమ్మగాని సదానందంగౌడ్, పోనకల్‌గౌడ సంఘం అధ్యక్షులు పిల్లల సురేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజయ్యగౌడ్, మాజీ అధ్యక్షులు కార్యదర్శి బొమ్మగాని సుధాకర్‌గౌడ్, డైరెక్టర్లు గాజర్ల బుచ్చయ్యగౌడ్, చీకటి చిరంజీవిగౌడ్, బొమ్మగాని సారంగపాణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త



నర్సంపేటలో మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏబీవీఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎఐఎఫ్‌డీఎస్, పీడీఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల గత సంవత్సరం క్రితం కళాశాల ఏర్పాటు చేశారు. అలాంటి మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆర్డీవో కళాశాల భవనాలు నిర్మాణ పనులు పరిశీలించి సంబంధిత భవన శాఖ కాంట్రాక్టర్లకు ఈ విద్యా సంవత్సరానికి అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు చెప్పారు. కానీ కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు కూడా మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరతగా పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కావున వరంగల్ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నర్సంపేట మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనం ప్రారంభమయ్యే విధంగా చూడాలని కోరారు. చింతం సిద్ధు, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

నల్లబెల్లి, జూన్ 8, ప్రభాతవార్త



మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు ఈర్ల నాగరాజు సోదరుడు ఈర్ల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ మృతుని కుటుంబాన్ని బిజెపి జిల్లా నాయకుడు గోగుల రాణా ప్రతాపరెడ్డి శనివారం పరామర్శించడంతోపాటు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు.వీరి వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్, బచ్చు వెంకన్న, యువమోర్చా మండల అధ్యక్షుడు సుదగాని ప్రమోద్, బిజెపి నాయకులు చుక్క శ్రీకాంత్, ఈర్ల నాగరాజు, రవి, హరీష్, సుదర్శన్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడి జన్మదిన సందర్భంగా మొక్కను నాటించిన వన ప్రేమికుడు

నెక్కొండ, జూన్ 8, ప్రభాతవార్త

నెక్కొంద మండలం చంద్రగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బక్కి నరేష్ మాట్లాడుతూ వన ప్రేమికుడు సమ్మయ్యని ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో యువతీ యువకులు విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.మంచి వాతావరణంలో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి విద్యావంతులై ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలు నిండు నూరేళ్ళు కలిగి ఉండాలని భగవంతుని వేడుకొని తొలకరి జల్లుల పులకరింపుతో పుడమి పులకరించింది.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు అన్నదాతలకు వృద్ధి చెందాలని కోరుకుంటూ మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వద్దే సురేష్, అనుముల సోమిరెడ్డి, బుద్ద సంపత్, మంకాల మధుకర్, ఎరుకల సాంబయ్య, పసుల అశోక్, రాజు, కృష్ణ, ముత్తిలింగం, కుమారస్వామి, దేవేందర్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# రామోజీరావు మృతి సమాజానికి తీరని లోటు



-సోల్తి సారయ్యగౌడ్

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

ఈనాడు సంస్థల అధినేత రామోజీఫిల్మిసిటీ రూపకర్త రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పేపర్ బాయ్ నుంచి మొదలుకొని పచ్చళ్ల వ్యాపారం చేస్తూ దేశంతో పాటు ప్రపంచం గర్వించేలా వ్యాపారవేత్తగా ఎదిగిన రామోజీరావును పలువురు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పత్రికా రంగంతో పాటు సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాడన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా భారతదేశంలోనే పేరు ప్రఖ్యాతలు కలిగిన మహోన్నత వ్యక్తిగా ఎదగడం తెలుగుజాతికే గర్వకారణమన్నారు. రామోజీరావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనతో పాటు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేషం పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మోపా పరామర్శ

దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బయ్య గౌరవమ్మ ముదిరాజ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ప్రార్థివ దేహానికి మోపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేష నల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్‌లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుమారులు బయ్య రాజు అనిల్‌లను పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం చాలా గొప్పదన్నారు. ఈ పరామర్శలో మోపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, కుల పెద్దమనిషి దండు రవి, ముద్రబోయిన రమేష్, మత్స్య శాఖ బాధ్యులు దండు రాజు, గంగరబోయిన నిరంజన్, దండు కర్ణాకర్, మేక నవీన్, దండు రమేష్, మేక రమేష్, దండు కుమారస్వామి, పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మెపా సభ్యులు

చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబాన్ని మెపా నాయకులు పరామర్శించారు.గ్రామానికి చెందిన తాడెం దేవేందర్ మెపా జిల్లా కమిటీలో సభ్యులుగా ఉన్నారు.వారి అన్న తాడెం రాజు ఇటీవల అనారోగ్య కారణాల వలన మృతి చెందడం జరిగింది.రాజు భార్య సుమలతను వారి కుమారుడు వర్షిత్, కుమార్తె భార్గవిలను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) డివిజన్ ఆధ్వర్యంలో పరామర్శించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు మెపా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,ముదిరాజ్‌లు అధైర్య పడవద్దు అని రాజు పిల్లలు బాగా చదువుకోవాలని అందుకు మెపా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల క్రిష్ణ, ముత్యాల రాజేష్, తదితరులున్నారు.

# సర్కార్ పాఠశాలలో అనుభవంతో కూడిన విద్య

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో అనుభవంతో కూడిన విద్య బోధన ఉంటుందని,అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మండల మానిటరింగ్ అధికారి కొర్ర సారయ్య అన్నారు.పట్టణంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో సారయ్య పాల్గొని మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పిల్లలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటును పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి కావడం జరుగుతుందన్నారు.మధ్యాహ్న భోజనంతో పాటు పుస్తకాలు,దుస్తులు అందించడం జరుగుతుందన్నారు.బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, అనిత, శైలజ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు



దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల చెట్లు ప్రధాన రహదారులపై భారీ వర్షానికి విరిగి పడటంతో శనివారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తొలగించారు. దుగ్గొండి నుండి గిర్నిబావికి వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడటంతో ప్రయాణికులకు రాకపోకలు బందుకావడంతో బాటసారులు ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చేశారు. ఈ కార్యక్రమంలో హోమ్‌గార్డు రవి, బాలకృష్ణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్‌కు కనీస గిట్టుబాటు ధర కల్పించాలి



**దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త:**
టన్ను పామాయిల్‌కు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆయిల్‌ఫెడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్‌లో వాతావరణ ప్రభావం, తెల్లదోమ ఇతరత్రా కారణాలతో తగ్గిన దిగుబడుల నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పామాయిల్ గెలల కోతకు, పంట సాగుకు పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా టన్ను పామాయిల్ గెల ఉండేటట్లు చూడాలని కోరారు. కనీసం రూ.15వేలు ఉండటం వలన గిట్టుబాటు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంతే కాకుండా గతంలో పామాయిల్ గెలల దిగుబడి దాదాపు 10 నుండి 12 టన్నులు వచ్చేదని ఇప్పుడు ఆ దిగుబడి బాగా తగ్గిపోయిందని ఈ క్రమంలో ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులు పామాయిల్ సాగుకు మగ్గుచూపే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు గాను ప్రత్యేక చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆయనతో పాటు పామాయిల్ రైతులు ఉన్నారు.

## రామసహాయం, తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల కాకా హర్షం

**దమ్మపేట రూరల్ ,జూన్ 8 ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికలలో, ఎంఎల్‌సి ఉప ఎన్నికలలో వరుసగా



రామసహాయం రఘురామిరెడ్డి, తీన్మార్ మల్లన్నలు విజయం సాధించడం పట్ల మండలయవజన గిరిజన నాయకులు కాకా రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ని లక్షా అరవైఏడు వేల పైగా మెజారిటీ తో ఇప్పటివరకు ఎవరికీ రానీ మెజారిటీ అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు మండలయవజన గిరిజన నాయకులు కాకా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్టభద్రుల అందరికి ఎంతో అవసరమన్నారు. ప్రశ్నించే గొంతుక, నిరుద్యోగుల పక్షాన పోరాడే చింతపండు నవీన్ కుమార్ (మల్లన్న) తన గెలుపును ఒక బాధ్యతగా తీసుకొని మేధావులు, పట్టభద్రుల సమస్యలపై, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. అంతేగాకుండా రికార్డు స్థాయిలో మెజారిటీ పొందిన రామసహాయం కూడా జిల్లా సమస్యలపట్ల, ప్రజలతో మమేకమై అధినాయకులకు మచ్చరాకుండా తన రాజకీయ ప్రయాణం కొనసాగాలని కోరారు. వీరిరువురి విజయాలవెనుక దాగిఉన్న అపరచాణుక్యులు ,కాంగ్రె స్ ముఖ్య నాయకులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు అంకంపాలెం ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.

## రామోజీరావు మృతిపట్ల కాంగ్రెస్ నాయకుల నివాళి



**అశ్వారావుపేట రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:**
వ్యాపార వేత్త ఈనాడు రామోజీరావు మృతిపట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు మాట్లాడుతూ ప్రతీ మనిషి పుడతాడు చనిపోతాడు కాని ప్రజల గురించి కూడా ఆలోచించే వ్యక్తులు తక్కువ మంది ఉంటారని అందులో రామోజీరావు ఒకరని అన్నారు. ఆయన ప్రత్యక్షంగా 25వేల మందికి ఉపాధిని కల్పించినటువంటి వ్యక్తి అని పరోక్షంగా మరెందరికో ఉపాధి కల్పించడమే కాకుండా కష్టపడే ప్రతీ వ్యక్తికి ఆ భగవంతుడు మంచి చేస్తాడని నమ్మిన వ్యక్తి ఆ రామోజీరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేష్ట సత్యనారాయణ చౌదరి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, బాలగంగాధర్, జల్లిపల్లి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో:



అక్షరశిల్పి, ఈనాడు, ఈటివి, రామోజీఫిల్మ్‌సిటీ, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియ పికెల్స్ తదితర సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు మరణానికి చింతస్తూ అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సంతాపం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన జారె

**దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త:**



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మల్లన్న గెలుపుకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలంలోని నాచారంలో జరిగిన కొప్పుల పూర్ణచంద్రరావు పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న జారె ఆదినారాయణ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఈనాడు రామోజీరావు మృతి పట్ల చౌదరి సంఘం ఘన నివాళులు



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,8,ప్రభాతవార్త ;**
ఈనాడు రామోజీరావు మృతి పట్ల దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతినేని శ్రీరామ వెంకటరావు అధ్వర్యంలో ఘన నివాళులు అర్పిచారు.ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు మృతి పత్రికా,సిని రంగానికి తీరనిలోటని ఈటివి టెలివిజన్ కార్యక్రమల ద్వారా రైతులకు ఉపయోగకరమైన నూతన వ్యవసాయ టెక్నాలజీని అందించారని,మార్గదర్శి ద్వారా ఎన్నోకుటుంబాలకు ఉపాధి కల్పించారని,టివి,సిని,పత్రికా రంగాలలో ఎంతో మంది కొత్తవారికి అవకాశలు కల్పించారన్నారు.అటువంటి మహానుభావుడు మృతి చాలా భాధాకరం తెలిపారు.ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డిపాటి సత్యం,కార్యదర్శి పెనికలపాటి కృష్ణయ్య.ట్రెజర్ యలమర్తి కిషోర్ కుమార్,ఉపాధ్యక్షులు అల్లాడి రమాదేవి,పారుపల్లి వీరభద్రరావు,కొంకా శ్రీనివాసరావు,తూమాటి మల్లేశ్వరావు,ఈలప్రోలు కిరణ్ బాబు,బొల్లా మోహన్‌రావు,మల్లెంపల్లి కృష్ణరావు,పెనికలపాటి హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బడిబాట




**దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త:**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో శనివారం బడిబాట కా నిర్వహించారు. మండలంలోని గున్నేపల్లి, గణేష్‌పాడు, గట్టుగూడెం జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ రఘుపతి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత మూడు రోజులుగా కేంద్రాల పరిధిలో గ్రామాల్లో ఇంటింటి సర్వే జరిపి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, ఆట పాటలు, ప్రీస్కూల్ విద్యా విధానంపై తెలుపుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రనాద్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, చిన్నారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మీడియా రంగంలో మేరుగనధీరుడు రామోజీ



**-సంతాపం ప్రకటించిన టీడబ్ల్యూజేఎఫ్**
**హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

ఈనాడు మీడియా గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలియజేస్తూ, అలుపెరుగని అక్షర యోధునికి ఘన నివాళులర్పించింది. రామోజీ రావు పాత్రికేయ రంగంలో చెరగని ముద్ర వేశారని, పత్రికా స్వేచ్ఛను, జర్నలిజం విలువలను కాపాడేందుకు విశేష కృషి చేశారని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవ పున్నయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి.రాజు గౌడ్ పేర్కొన్నారు. పత్రికా రంగంలో రామోజీరావు ఒక నూతన ఒరవడి సృష్టించారని, ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఎందరో జర్నలిస్టులను తయారుచేసి తెలుగు సాహిత్య, సమాచారాభివృద్ధికి నిత్యం కృషి చేస్తారని పేర్కొన్నారు. తెలుగు భాషకు, తెలుగు మీడియా రంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, ప్రజాస్వామ్య పరిరక్షణకు రామోజీరావు ఉద్యమ స్ఫూర్తితో పని చేశారని, నైతిక విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని వారు కొనియాడారు. రామోజీరావు మృతికి సంతాపం తెలియజేస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు, ఈనాడు మీడియా జర్నలిస్టులకు, రామోజీ సంస్థల ఉద్యోగులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

-

# నాణ్యమైన విద్యతో ప్రజల మన్ననలు పొందాలి

## కేవీ స్కూల్‌ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

*కారేపలి, జూన్ 8, ప్రభాతవార్త :*

నాణ్యమైన విద్యను అందించి మండల ప్రజల మన్ననలు పొందాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడల కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కెవీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు నాణ్యమైన విద్యను బోధించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించడం సంతోషకరమని, భవిష్యత్తులో విద్యార్థులు రాణించాలంటే ఇంగ్లీషన మీడియం తప్పనిసరైన ఈ రోజుల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాఠశాల యాజమాన్యం తగు ప్రమాణాలు పాటించాలన్నారు. సుదూర ప్రాంతాలకు ఇంగ్లీషన మీడియం చదువులకు తమ పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెవీ స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల మంచుల, ఇమ్మడి తిరుపతిరావు, రామ్మూర్తి నాయక్, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, ఎండి యాకూబ్ అలీ, దారావత్ వినోద్, జడల వెంకటేశ్వర్లు, మేదరి ప్రతాఫన, గుగులోత్ భీముడు, హీరాలాల్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.





# తులసియాతండా వద్ద శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి

*కారేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :*

కారేపల్లి మాదారం ప్రధాన రహదారి మార్గంలో తులసితండా వద్ద రహదారికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. తులసితండా గ్రామం వద్ద శనివారం రహదారి మార్గాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సింగరేణి మండలం అప్పాయిగూడెంన పంచాయితీ కారేపల్లి టూ పేరుపల్లి రోడ్ వయా తులసితండా వద్ద గత 10సంవత్సరాల నుండి రహదారి మార్గంపై లోతైన గుంతలు పడటంతో వాహనాల రాకపోకలు ఇబ్బంది ఏర్పడేది ఈ విషయంపై ఎవ్వరు పట్టించుకోవటం లేదని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే రోడ్డుని పరిశీలించి ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ కి ఫోన్ చేసి శాశ్వత పరిష్కారం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంజుల రామ్మూర్తి నాయక్, టోనీ, వినోద్, తిరుపతిరావు, లాయర్ శ్రీనివాస్, భీముడు నాయక్, సపావట్ నాగులు నాయక్, హీరాలాల్ నాయక్, ఐలన్న, మల్లెల నాగేశ్వరరావు, గ్రామస్తులు భూక్యా కాసన్న, భూక్యా రాములు, కోట శ్రీను తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకి రోడ్డు విషయం వివరించారు.



# ప్రజాభిమానం చూరగొన్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*కారేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :*

ఇటీవల జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజాభిమానం పెరిగిందనటానికి ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో కాంగ్రెస్ నాయకులు యాకూబ్ ఆలీ ఇంట్లో తేనిటీ విదుకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్న గెలుపుతో ప్రజాస్వామ్య రాష్ట్రంలో బలపడిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నఖిలీ విత్తనాలు విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసకుంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెప్పిన విధంగానే అభయహస్తం 6గ్యారంటీలను దాదాపుగా పూర్తి ఏశామని మిగతా అభివృద్ధి కార్యక్రమాలను చేసేందుకు ఎన్నికల కోడ్‌తో అభివృద్ధికి అంతరాయం కలిగిందని, ఇంకా పూర్తి స్థాయిలో అబివృద్ధి దిశగా ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని, ఆ దిశగా రాబోయే రోజులలో స్పష్టమైన అభివృద్ధి సంక్షేమ దిశగా పయనిస్తామన్నారు. నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతం కావడంతో అభివృద్ధి ఫలాలు అధికంగా చేయాల్సిన బాధ్యత ఉందని ఆ దిశలోనే పనిచేస్తామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలన సాగిస్తామన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం వద్ద తీన్మార్ మల్లన్న గెలుపు సందర్భంగా బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, పగడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.



### రామోజీరావుకు పాత్రికేయుల నివాళి...

*కారేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :*

ఈటీవీ, ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు సింగరేణి మండలం పాత్రికేయులు నివాళులర్పించారు. శనివారం సింగరేణి మండల కేంద్రంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు సింగరేణి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ.... రామోజీరావు మృతి సమాజానికి తీరనిలోటన్నారు. "ఇంతింతై వటుడింతై" అన్న చందంగా కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రిక, టీవీ, ఫిలింసిటీ లాంటి అనేక రంగాలలో తన ప్రతిభను చూపి ప్రవేశించిన ప్రతి రంగంలో తన మార్కును నిలిపిన వ్యక్తిగా రామోజీరావు చరిత్రలో నిలిచిపోతాడన్నారు. హైదరాబాదులో నిర్మించిన రామోజీ ఫిలీం సీటితో ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. పత్రికలతో ఎందరో వ్యక్తులను ఉన్నతమైన స్థాయిలో తీర్చిదిద్దిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, అనంతరపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాసరావు, పాలిక శ్రీనివాస్, పగడాల నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్ని ప్రవీణ్‌కుమార్, గుడెల్లి శ్రీనివాసరావు, బాదావత్ రాము, బానోత్ బాలు నాయక్, కేతిమాల సురేష్, జంగా నరేష్



తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### రామోజిరావు మృతి పట్ల ప్రముఖులు సంతాపం

*వైరా, జూన్08,ప్రభాతవార్త:*

దివంగత నేత రామోజి సంస్థల అధినేత చెరుకూరి రామోజిరావు మరణవార్త రాష్ట్రానికి దేశానికి తీరని లోటని వైరా లయన్స్‌క్లబ్ రాజకీయ ప్రముఖులు ఓ ప్రకటనలో సంతాపం తెలియజేశారు. రామోజిరావు చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి దేశంలోనే ఒక ఉన్నతమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఈనాడును స్థాపించి పాత్రికేయుల విలువలను పెంచిన వ్యక్తిగా మార్గదర్శిని స్థాపించి నమ్మకానికి మారుపేరుగా నిలిచారని, ప్రియా పచ్చళ్ళ ద్వారా ఎన్నో రుచులను అందరికి పరిచయం చేశారని, తన అక్షరాల ద్వారా ఎంతోమందిని మేల్కొల్పారని, అతని యొక్క జీవితం ఎంతోమందికి ఆదర్శమని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడాలన్నారు. పారిశ్రామికవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారని రామోజి ఫిలింసిటీ స్థాపనతో సినీ రంగంలో అంతర్జాతీయ స్థాయి పెంచిన మార్గదర్శి రామోజిరావు అన్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలియజేసిన వారిలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపఆ మురళీకృష్ణ, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, మిట్టపల్లి నాగి, కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని సునీత, వై.బుచ్చిరామారావు, కొత్తా వెంకటేశ్వరరావు, వివిధ పార్టీ నాయకులు కట్ల రంగారావు, చెరుకూరి కిరణ్, పొదిలి హరినాథ్, యల్లపల్లి వీరయ్య, షేక్ పాషా తదితరులు ఉన్నారు.

### మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

*కారేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :*



డబుల్ బెడ్ రూమ్‌ల గృహాల సముదాయ మందు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వైరా శాసన సభ్యులు మాలోతు రామదాసు నాయక్‌కు నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె షరీఫ్ శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం నందు గల ఎన్టీఆర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ యందు రహదారులు బురద మాయమై కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారిందని మౌలిక వసతులు కల్పనకు నిధులు కేటాయింపు జరిగేలా చూడాలని షరీఫ్ ఎమ్మెల్యేని కోరారు. అనంతరం కాలనీ సమీపంలో గల బుగ్గవాగు వర్షాకాలం సమయంలో తీవ్రమైన వరద వస్తుందని దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని బుగ్గవాగు ప్రక్కన రక్షణ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే తప్పనిసరిగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమెఒమ్మెల్యేతో పాటు నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగుల్ పద్మ, మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# రామోజీ మృతి పట్ల ఎమ్మెల్యే డా. రాఘమయి దంపతులు సంతాపం




సత్తుపల్లి, జూన్ 8, ప్రభాతవార్త: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై హైదరాబాదు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలియగానే సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సామాన్య కుటుంబంలో పుట్టి దశలవారిగా పత్రికా రంగం, సినీ రంగం, వ్యాపార రంగాల్లో రాణిస్తూ సమాన్యుడి అసమాన్యుడిగా పేరు ప్రఖ్యాతలు గడించారని ఆయన పత్రికా రంగంలో అందించిన సేవలు మరవలేనివని ఈ సందర్భంగా డా. రాఘమయి దయానంద్‌లు అన్నారు.ఆయన మృతి తెలుగు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలకే కాకుండా యావత్ ప్రపంచంలో ఉన్నటువంటి తెలుగు ప్రజలందరిలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తిగా పేరు గాంచారని ఆయన లేని లోటు తీరనదని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే డా రాఘమయి దయానంద్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన వారిలో చల్లగుళ్ల నర్సింహారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు తదితరులున్నారు.

రామోజీ మృతి పట్ల పలు పార్టీల సంతాపం : ఈనాడు సంస్థల అధినేత, సినీ నిర్మాత, ప్రముఖ వ్యాపార వేత్త చెరుకూరి రామోజీ రావు అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల పట్టణంలోని బోస్ బొమ్మ వద్ద ఆయన చిత్ర పటానికి పలు పార్టీలకు చెందిన నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు బొంతు శ్రీనివాసరావు, కోటా సత్యనారాయణ, కంచర్ల వెంకటేశ్వరరావు, మోరంపూడి రవి తదితరులు ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా సీపీఐ పార్టీ నాయకులు దండు ఆదినారాయణ, నిమ్మటూరి రామృకష్ణ, యోబు, సీపీఎం నుండి ఎం. పాండురంగారావు, రాజబాబు, ప్రైవేటు విద్యా సంస్థల నుండి నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరావు, తదితరులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రామోజీరావు మృతి ఉమ్మడి తెలుగురాష్ట్రాలకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల అందరికీ తీరనిలోటని వారు అన్నారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

జర్నలిస్టు సంఘం సంతాపం

రామోజీరావు మృతికి జర్నలిస్టు సంఘం నాయకులు టయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె ఖాదర్‌బాబా, జిల్లా నాయకులు తడికిమల్ల దేవ, బివి రామారావు, ఎల్రక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు అయ్యప్ప, డివిజన్ నాయకులు సతీష్, శ్రీకాంత్, రామకృష్ణ, మున్నీర్, గురవయ్య, త్రిమూర్తులు, గంగాధర్, రామారావు, ఆనంద్, సుధాకర్ తదితరులు సంతాపం తెలిపారు.

# రామోజీ మృతికి సంతాపం తెలిపిన సండ్ర

సత్తుపల్లి, జూన్ 8, ప్రభాతవార్త: ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపార వేత్త మరియు సిని నిర్మాత చె రుకూరి రామోజీరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటూ హైదాబాదులో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. రామోజీరావు మృతి వార్త తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య రామోజీ ఫిల్మ్‌సిటీలో ఉన్న ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, పత్రిక, సినీ,టీవీ తదితర రంగాల్లో రామోజీ రావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రవే కాకుండా యావత్ తెలుగుజాతికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. తెలుగు ప్రజల గొప్ప తనాన్ని దేశానికి సాటి చెప్పిన ఆయన కీర్తి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు సండ్ర ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# రామోజిరావు మృతిపట్ల సంతాపం



పెనుబల్లి, జూన్ 08, ప్రభాతవార్త: ఈనాడు అధినేత, సినీ నిర్మాత, రామోజి ఫిల్మ్ సిటీ అధినేత పెద్దలు కీ.శే. రామోజీరావు మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శనివారం పెనుబల్లి మండల కేంద్రం వియం. బంజర్ రింగ్ సెంటర్ నందు మండల కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం నాయకులు, అభిమానులు పాల్గొని సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రామోజి చిత్రపటానికి నివాళులర్పించారు.

# మృగశిర కార్తె పేరుతో దోపిడి

## - రోడ్డుపై వాహనాలు.. పొంచి ఉన్న ప్రమాదం...



కల్లూరు, జూన్ 08, ప్రభాతవార్త: కల్లూరు చేపల మార్కెట్ వద్ద మృగశిర కార్తె సందర్భంగా చేపలు కొనుటకు ప్రజలు బారులు తీరారు. నిన్నటి వరకు కిలో చేపల ధర రూ. 140 నుంచి రూ. 160 ఉండగా శనివారం అమాంతంగా రూ. 200లు పెంచి ప్రజలను దోచుకుంటున్నారు. అదేమిటని అడిగితే మృగశిర కార్తె సందర్భంగా చేపల రేటు పెంచారని వినియోగదారులు మీడియా ముందు వాపోయారు. ఈ సందర్భంగా మార్కెట్ వద్ద రోడ్లపైనే వాహనాలు ఉంచి చేపలు మార్కెట్ చేయడానికి వెళ్ళడంతో వాహనాలు, రాష్ట్ర రహదారిపై



ఉండటంతో పలు వాహనాలు రాకపోకలకు ఇబ్బంది వాటిల్లుతోంది. ఆ ప్రాంతానికి వచ్చేసరికి భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ ముందుకు వెళ్ళాల్సిన పరిస్థితి కనబడుతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో ఎటువంటి ప్రమాదం వచ్చి పడుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్ట్



వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త: భారీ స్థాయిలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్, దామెర పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 50 లక్షల విలువ గల 192 కిలోల గంజాయితో పాటు ఒక కారు, మూడు సెలఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గజ్జి సహదేవ్, గోరికొత్తపల్లి, భూపాల్‌పల్లి జిల్లా, ప్రస్తుతం పెగడపల్లి డబ్బాలు వద్ద నివాసం ఉంటున్నారు. జై యోగేశ్వర్ సొమెన్నెర్ ఆహ్మదన్ షిరిడీ మహారాష్ట్ర, సోమనదత్ రాందాస్ కాలాటి కలాట్ వాడి, బీడ్ జిల్లా మహారాష్ట్రకు చెందినవారు కాగా ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు పాండు నివాసం కూరమనూర్ ఒరిస్సా, లక్ష్మీ తాటే, వికాస్ తాటే నివాసం వంచనటి మహారాష్ట్ర ప్రస్తుతం పరారాలో ఉన్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసులు అరెస్టు చేసిన నింధితుడు గజ్జి సహదేవ్ కారుడ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తుండగా ఇదే నిందితుడికి మిగితా నిందితులతో పరిచయం అయింది. ఈ పరిచయం కాస్త స్నేహంగా మారింది. వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు మండలం, తునగొండ గ్రామ పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు. ఇదే తరహాలో గజ్జి సహదేవ్ పోలీసులు అరెస్ట్ చేసిన మిగితా నిందితులతో కల్సి తునుగొండలో 192 కిలోల గజాయిని కొనుగోలు చేసి దానిని రెండుకిలోల చొప్పున 96 ప్యాకెట్లలో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి, చింతూరు నుండి ఏటూరునాగారం, ములుగు మీదుగా మహారాష్ట్రకు నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లుగా పోలీసులకు అందిన పక్కా సమాచారంతో శనివారం ఉదయం టాస్క్ ఫోర్స్, దామెర పోలీసులు తమ పరిధిలో శ్రీహర్ష స్కూల్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిందితులు కారులో తప్పించుకుని పారిపోయే క్రమంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమయి నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో గజ్జి సహదేవ్‌పై గతంలో హనుమకొండ, ఏనుకూరు, పర్కాల పోలీస్ స్టేషన్‌లలో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ కేసులు నమోదు కాబడ్డాయి. ఈ ముఠా సభ్యులను అరెస్టు, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్లు సార్లరాజు, ఎస్. రవికుమార్, ఎస్ఐలు నిస్సార్ పాషా, శరత్ కుమార్, దామెర ఎస్ఐ అశోక్, ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుళ్ళు అశోక్, కృష్ణ, కానిస్టేబుళ్ళు సురేష్, శ్రీనివాస్, అంజయ్య, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అఫ్జల్ ఖాన్, సతీష్, నాగరాజులను పోలీస్ కమీషనర్ అభినందించారు.

# కామేపల్లిలో వైభవంగా అవధూతేంద్రుని ఆరాధన ఉత్సవాలు



*కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి లో సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి 49వ,ఆరాధన ఉత్స వాలను శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాదపూజ, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి హరే రామ నామాన్ని సులభ శైలిలో





విశ్వ వ్యాప్తంగా చేసిన సేవలను వివరించారు.11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, భగవన్ నామ సంకీర్తన సద్గుణచే భగవత్ గీత పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, అర్చకులు నర్సింహా శర్మ, నాగభూషణరావు, పి.సైదులు, నాగుబండి హన్మంతరావు, ఆంగోత్ రమేష్, కేశగాని నగేష్, కేశగాని తిరపతయ్య, ఐలయ్య,కోటగిరి రాము,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో భారీ వర్షం

## వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు




*కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.గత 2,3రోజులుగా ఎండ వేడితో అల్లాడిపోయిన మండల ప్రజలకు కురిసిన వర్షంతో కొంత ఉపశమనం పొందారు.ప్రస్తుతం రైతులు తమ పంట పొలాల్లో పత్తి విత్తనాలు విత్తుకునే సమయంలో అకాలంగా



వర్షం కురవడంతో రైతులకు కొంత మేలు జరిగినట్లు అయింది.మరో 2రోజులు పాటు ఇలాగే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.రుతుపవనాలు ప్రవేశించడంతో అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి.దీంతో మండల రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు.కొన్ని చోట్ల దుక్కులు దున్నుతుండగా గత నెల చివరి వారంలోనే దుక్కులు దున్నిన రైతులు పత్తి విత్తనాలు నాటడంతో వ్యవసాయ క్షేత్రాల్లో సందడి నెలకొంది.అయితే సరిపడా వర్షపాతం నమోదై భూమి పదునెక్కితే సాగు పనులు మరీంత ఊపందుకోన్నాయి.కాగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి,ఏఇవోలు బి.మహేష్,బి.జగదీశ్వర్, కె.ప్రతిభ, బి.శ్రీకన్య,జె.ఉష, షేక్ మున్ని రైతులకు వ్యవసాయ సాగు,విత్తనాలు విత్తు సమయంలో పాటించాల్సినపద్దతులు,విత్తనాలు కొనుగోలులో



అనుసరించాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు.వ్యవసాయ శాఖ సలహాలు,సూచనలను రైతులు పాటించాలని కోరారు.క్షేత్ర స్థాయి సందర్శనలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ఈ మేరకు వారు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.ఆయా కార్యక్రమాలను ఖమ్మం ఏడిఏ అజ్మీరా శ్రీనివాసరారావు రోజు వారీగా పర్యవేక్షిస్తున్నారు.

# నీట్ అవకతవకల పై సమగ్ర దర్యాప్తు జరపాలి



*నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:*

వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2024 (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలలో అవకతవకలు జరిగాయని జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ తీవ్రంగా ఆరోపించారు. ఈ అవకతవకల పై స్టూడెంట్‌లు చేస్తున్న ఫిర్యాదుల పై ప్రభుత్వం వెంటనే సమగ్ర ధర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ తొలుత నీట్ ప్రశ్నాపత్రం లీకైందని, ఇప్పుడు ఫలితాలలో స్కామ్ జరగినట్లు స్టూడెంట్‌లు ఆరోపిస్తున్నారని ఆయన చెప్పారు. ఒకే కేంద్రంలో నీట్ పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పై పలు అనుమానాలు వ్యక్తమౌతోన్నాయని ఆయన అన్నారు. దీనిపై క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందని ఆయన చెప్పారు. యువత భవిష్యత్తుతో కేంద్ర బిజేపి ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన ఆంధోళన వ్యక్తం చేసారు. నీట్‌తో సహ అనేక పరీక్షలలో పేపర్ లీకేజీలు, అవినీతి ఎక్కువైందని ఆయన విమర్శించారు. దీనిపై ఉన్నత స్ధాయి ధర్యాప్తు జరపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రేస్ నాయకులు సోమనబోయిన సాయినవీన్, రాయపూడి రోహిత్, పిట్టల రాజా, వడ్లమూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలాన్ని కాషాయ మండలంగా చేస్తాం



*కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలాన్ని రానున్న రోజుల్లో కాషాయ మండలంగా తీర్చిదిద్దుతామని బీజేపీ మండల అధ్యక్షులు జర్పల రామారావు, రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, భాగం రంగారావు, జాలే శ్రీను యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య అన్నారు.మండల పరిధిలోని గోవింద్రాల గ్రామానికి చెందిన 25 మంది యువకులు హ్యాట్రిక్ ప్రధాని నరేంద్రమోడీ హాయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై వారి సమక్షంలో బీజేపీ పార్టీలో శనివారం చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ....ఖమ్మం జిల్లాతో పాటు కామేపల్లి మండలాన్ని కాషాయ మండలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.క్రమక్రమంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతం అవుతుందని, పెద్ద పార్టీగా అవతరించనుందని తెలిపారు.యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జర్పల కృష్ణ, జర్పల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# నేటి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న 18వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్ధానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్ధానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్ (ఎంఎస్ ఆర్థో కీళ్ళు, ఎముకల వైద్య నిపుణులు), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్ ఎండి (జనరల్ మెడిసన్) రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. రోగులు షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలని ఆయన చెప్పారు. బిపి షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతు ందని ఆయన అన్నారు. అలాగే, శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుండి ఉదయం 10గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం ద్వారా వైద్య సేవలు అందచేస్తారని ఆయన చెప్పారు. పేదలకు వైద్యంను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంకు ప్రజల నుంచి విశేషంగా ఆదరణ లభిస్తోందని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లలో సంద్రించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

నేల మీద తెగిపడిన విద్యుత్ తీగలు రెండు గేదెలకు యమాపాశలాయ్యాయి. మేత మేస్తున్న రెండు గేదెలు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి. శాలిగౌరారం మార్కెట్ కాలనీకి చెందిన బొడ్డు నాగరాజు రెండు గేదెలు గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఇటీవల వేచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. తెడి పడిన తీగల వద్ద గేదెలు గడ్డి మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ దాదాపు 50 వేల వరకు ఉండటందని బాధితుడు నాగరాజు తెలిపారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లే తన రెండు గేదెలు హృతి చెందాయని అధికారులు నష్ట పరిహోరం చెల్లించాలని కోరారు.

## బదిలీలు, పదోన్నతులు పాదర్శకంగా నిర్వహించాలి

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

గతంలో వివిధ కోర్టు కేసులతో ఆగిపోయిన బదిలీలు పదోన్నతులను ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం హర్షించదగిన విషయం అని టీఎస్‌యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి పెండం రాజు అన్నారు. బదిలీలు పదోన్నతులను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలి, సీనియారిటీ జాబితాలలో తప్పులను సవరించాలి, అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి, అలాగే తప్పుడు వైద్య ధ్రువీకరణ పత్రాలు సమర్పించే వారిని, స్పోస్ కేటగిరిలో అవకతవకలకు పాల్పడే వారిని గుర్తించి వారిని జాబితా నుంచి తొలగించి తగు చర్యలు తీసుకోవాలి. సుదీర్ఘకాలం తర్వాత జరుగుతున్న పదోన్నతులు, బదిలీల ద్వారా చాలావరకు పాఠశాలల్లో సబ్జెక్టు నిపుణుల కొరత తీరే అవకాశం ఉంది అని అన్నారు.

# సర్వం సిద్ధం..

**నేడు గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష**

**జిల్లా వ్యాప్తంగా 21 కేంద్రాల్లో 8871 మంది అభ్యర్థులు**

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగ**

**నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**తొలిసారిగా బయోమెట్రిక్ విధానం**

**ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 8 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిని అనుసరించి పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 8871 మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోగా ఇప్పటికే వారందరికీ హాల్‌టిక్కెట్లు జారీ చేశారు. వీరి కోసం మొత్తం 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఇప్పటికే స్పష్టం చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుంది. అభ్యర్థులను 9 గంటల నుంచే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. 10 గంటలకు గేట్లు మూసివేసి తర్వాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

**– అభ్యర్థులకు పలు సూచనలు...**

1. పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతంది. ఖచ్చితంగా 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుంది.
2. పది గంటల తర్వాత ఆలస్యంగా వచ్చినా ఎవరినీ అనుమతించడం జరగదు.
3. పరీక్షకు వచ్చిన అభ్యర్థులు హాల్‌టిక్కెట్ మీద ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి
4. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఒక



కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్‌కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తేవాలి.
5. హాల్ టిక్కెట్‌లో ఫోటో సరిగా లేకపోతే 3 కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టిక్కెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాల్సి ఉంటుంది.
6. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా చూసుకుంటే పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు.
7. పరీక్ష రాయడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారు.
8. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్‌లు, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించరు.
9. పరీక్ష పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవరినీ బయటకు పంపడం జరగదు.
10. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**– మొత్తం 21 పరీక్షా కేంద్రాలు... 8871 మంది అభ్యర్థులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రూప్1 పరీక్ష కోసం మొత్తం 8871 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. వీరి కోసం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి... రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) 552 మంది, అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ ఏ బ్లాక్ (వేపలగడ్డ), 606 మంది, అబ్దుల్‌కలాం బీ బ్లాక్ (వేపలగడ్డ) 600 మంది, కేఎల్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ (పాల్వంచ)– 480 మంది, ఎస్‌ఆర్ జూనియర్ కాలేజీ (రామవరం ఎస్‌బీసీ నగర్) 288 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ (కొత్తగూడెం పోస్టాఫీస్) – 432 మంది, సింగరేణి మహిళా జూనియర్ కాలేజీ (హెడ్డాఫీస్) – 408 మంది, నవభారత్ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ)– 480 మంది, వివేకవర్ధని డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 480 మంది, ధన్వంతరి ఫార్మసీ కాలేజీ (సుజాతనగర్) 264 మంది, సెయింట్‌మేరీ హైస్కూల్ (కొత్తగూడెం) – 408 మంది, ఎస్‌ఆర్ డీజీ స్కూల్ (రాంనగర్, కొత్తగూడెం) – 504 మంది, గిరిజన బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (నవభారత్) – 600 మంది, కృష్ణవేణి జూనియర్ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి) – 300 మంది, తెలంగాణ శ్రీచైతన్య స్కూల్ (లక్ష్మీదేవిపల్లి) – 288 మంది. సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ (హెడ్డాఫీస్) – 528 మంది, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ (రుద్రంపూర్) – 240 మంది, త్రివేణి స్కూల్ (కొత్తగూడెం) – 225 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ (రుద్రంపూర్) 360 మంది, డీఏవీ పబ్లిక్ స్కూల్ (పాల్వంచ) 576 మంది, కేఎల్‌ఆర్ ఫార్మసీ కాలేసీ (పాల్వంచ) – 264 మంది మొత్తం కలిపి 8871 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 5454 కేసుల పరిష్కారం

**- జిల్లా జడ్జి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, జూన్ 8 – ప్రభాతవార్త:**

జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 5454 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 5454 కేసులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. కొత్తగూడెం కోర్టులో సివిల్ కేసులు మోటార్ వాహన ప్రమాద కేసుల్లో 12 కేసులకు సంబంధించి రూ.22,45,000, క్రిమినల్ కేసులు 3363, సివిల్ కేసులు 17, పీఎల్‌సీ కేసులు 98 కలిపి మొత్తం పరిష్కారమైన కేసులు 3379, ఇల్లెందు కోర్టులో సివిల్ కేసులు 1, క్రిమినల్‌కేసులు 452, పీఎల్‌సీ కేసులు 27, మొత్తం పరిష్కారమైన కేసులు 453, భద్రాచలం కోర్టులో క్రిమినల్ కేసులు 1078, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 40, మొత్తం పరిష్కారమైన కేసులు 1118, మణుగూరు కోర్టులో క్రిమినల్ కేసులు 379 పరిష్కారమైనట్లు చెప్పారు.

## పాల్వంచలో భారీ వర్షం

**పాల్వంచ, జూన్ 8 – ప్రభాతవార్త:**



పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో వాహనదారులు, పాదచారులు పరుగులు తీశారు. ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. కొద్దిసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచింది. అదే విధంగా జాతీయ రహదారిపై కూడా భారీగా వరదనీరు చేరింది. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి.

## నేడు జేసీజే మోడల్ టెస్ట్

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**

అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా జూనియన్ సివిల్ జడ్జీ వ్రాసే న్యాయవాదుల కోసం ఈ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఐలు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ సెక్రటరి, జిల్లా అధ్యక్షుడు మీసాల వెంకటేశ్వర్లు, నల్లమల నవీన్‌చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం బార్ అసోసియేషన్ హాల్ ఈ టెస్టు జరుగుతుందని, జేసీజే ఎగ్జామ్స్ వ్రాసే న్యాయవాదులు ఈ జేసీజే మోడల్ టెస్టులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## లోక్ అదాలత్‌తో మానసిక ప్రశాంతత

**-జిల్లా జడ్జీ జీ.రాజగోపాల్**

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**

పెండింగ్ కేసులను లోక్ అధాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకోవడంతో వెలకట్టలేని మానసిక ప్రశాంతతను పొందవచ్చని జిల్లా జడ్జీ జీ.రాజగోపాల్ కక్షిదారులకు సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని అభిప్రాయపడ్డారు. శనివారం లోక్ అధాలత్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా జడ్జీ మాట్లాడుతూ .. దీర్ఘ కాలంగా పరిష్కారం కాని కేసులు లోక్ అధాలత్‌లో పరిష్కరించుకోవడం వల్ల సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. కేసులు ట్రయల్ పూర్తి అయ్యి, తీర్పు రావడానికి ఒక నిర్ధారిత సమయం ఉండదని, లోక్ అధాలత్‌లో పరిష్కారం చేసుకుంటే ఇరు పార్టీలకు న్యాయం



జరగడంతో పాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ .. లోక్ అధాలత్ సక్సెస్ కావడంతో బార్ అసోసియేషన్ సహకారం ఉంటుందని, గతంలో కూడా న్యాయవాదులు సహకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజీ పడిన ఇద్దరు దంపతులను, యాక్సిడెంట్ కేసులో రాజీ పడి రూ.14లక్షల అవార్డు పొందిన పిటిషనర్‌ను జిల్లా జడ్జీ అభినందించి వారికి మొక్కలను బహూకరించారు. లోక్ అధాలత్‌లో రాజీ పడడం ద్వారా విలువైన డబ్బు ఆదా అవడంతో పాటు ఎంతో విలువైన మనఃశాంతి లభిస్తుందని జిల్లా న్యాయమూర్తి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులు, సంపాదనాపరున్ని కోల్పోయిన కుటుంబం ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తుంటారని, అటువంటి కేసులను లోక్ అధాలత్‌తో పరిష్క రించినట్లయితే కుటుంబం నిలబడుతుందని న్యాయమూర్తి అన్నారు. జాతీయ లోక్ అధాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించడానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయ వాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, కోర్సు సిబ్బం ది అభినందనీయులన్నారు. కుటుంబ తగాదా లు కోర్సు కేసుల అనంతరం తిరిగి కలుసు కున్న దంపతులకు న్యాయమూర్తి శుభాకాంక్షలు తెలియజేడంతో పాటు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు కే.ఉమాదేవి, వి.అపర్ణ, డీ.రాం ప్రసాదరావు, ఎం.అర్చనాకుమారి, కే.వీ.చంద్రశేఖర్‌రావు, కే.దీప, వై.బింద్రుప్రియ, వి.మాధవి, బీ.జిని, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.